జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించగలరు
9000621111, 9440137451



సంపుటి 15 సంచిక 273 విశాఖపట్నం | శనివారం 18 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00


# ఐక్యత ఎండమావేనా..?



దేశంలో రాష్ట్రపతి ఎన్నికల వేడి మొదలయింది. ఈసీ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎవరి చర్చలు వారు జరుపుతున్నారు. ఇక విపక్షాలు రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించాలని నిర్ణయించాయి. రాష్ట్రపతి ఎన్నికల్లో ఏకగ్రీవంగా అభ్యర్థిని నిలపాలని సమావేశంలో ప్రతిపక్షాలు నిర్ణయించాయి. అయితే ఈ సమావేశానికి బిజూ జనతాదళ్, వైఎస్ఆర్ కాంగ్రెస్, అన్నాడీఎంకే హాజరు కాలేదు. ఇక ఈ మూడు పార్టీలు ఎన్డీయేకు ఓటేస్తే ఆట మలుపు తిరుగుతుందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. అయితే.. 22 పార్టీలను ఆహ్వానిస్తూ, మమత పిలిచిన సమావేశానికి 17 మంది గైర్హాజరయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో మిారెకెట్‌లో ఒకటిన్నర సంవత్సరాలు మిగిలి ఉంది. జులైలో జరగనున్న రాష్ట్రపతి ఎన్నికలకు ముందుగానే బీజేపీ వ్యతిరేక శిబిరం రిహార్సల్ నిర్వహించాలని తెలుస్తోంది. బుధవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో మమతా బెనర్జీ ఆహ్వానం మేరకు 18 ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశంలో చేరడంతో లెక్కింపు మొదలైంది. ఆ సమావేశంలో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా నిర్ణయించాయి. అయితే, ఆ అభ్యర్థిని గెలిపించేంత సీట్లు తమ వద్ద ఉన్నాయా అనేది ప్రశ్న. లేక బీజేపీ నామినేటెడ్ అభ్యర్థి గెలుపు ఖాయమా? సాధారణ అంకగణితంలో ఎన్‌డిఎకు ప్రస్తుతం 51 శాతం ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్‌తో సహా అన్ని ప్రతిపక్షాలకు 48 శాతం ఓట్లు ఉన్నాయి. కానీ రాష్ట్రపతి ఎన్నికల ఫలితాలను నిర్ణయించడం శాసనసభ్యులు, ఎంపీల ఓట్లకు విలువను జోడిస్తుంది. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతి ఓటుకు నిర్ణీత విలువ ఉంటుంది. రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవాలంటే 5 లక్షల 43 వేల 218 ఓట్లు కావాలి. ప్రస్తుతం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చేతిలో 5 లక్షల 25 వేల 606 ఓట్లు ఉన్నాయి. కొంతమంది రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, బిజూ జనతాదళ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ మరియు ఏఐఏడీఎంకే ఈ విషయంలో ముఖ్యమైన కారకాలు కావచ్చు. వీటిలో బీజేడీకి 31 వేలకు పైగా ఓట్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 43 వేలకు పైగా ఓట్లు, ఏఐఏడీఎంకేకు 15 వేలకు పైగా ఓట్లు ఉన్నాయి. ఫలితంగా, వారిలో ఒకరు పార్టీ మద్దతును **(మిగతా 2లో..)**

# నిరుద్యోగులకు శుభవార్త

## జాబ్ క్యాలెండర్‌లో మిగిలిన 8వేలకుపైగా పోస్టులు సత్వరమే భర్తీ



- ఉన్నత విద్యలో ఖాళీల భర్తీపైనా దృష్టి
- పోలీసు రిక్రూట్‌మెంట్‌పై కార్యాచరణ
- 2021-22 జాబ్ కాలెండర్ ద్వారా

**మొత్తంగా 39,654 మంది నియామకం**

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్‌పై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏడాది కాలంగా జరిగిన రిక్రూట్‌మెంట్, ఇంకా భర్తీచేయాల్సిన పోస్టులపై అధికారులతో సీఎం వైఎస్ జగన్ సమగ్రంగా సమీక్షించారు. **(మిగతా 2లో..)**

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో...

# రణరంగం



- అగ్నిపథ్‌ను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన యువత
- ముందుగా రైల్‌రోకోతో ప్రారంభమైన నిరసన
- క్షణాల్లో అదుపు తప్పిన ఆందోళన
- పార్సిల్ కార్యాలయంపై దాడి
- రైల్వేట్రాక్‌పై బైకులు, స్కూటర్లు దగ్ధం
- ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు
- ఆందోళనతో పరుగులు తీసిన ప్రయాణికులు
- భారీగా చేరుకున్న పోలీసులు బలగాలు

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్మీలో స్వల్పకాలిక సర్వీసుల పేరుతో వచ్చిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర ఆందోళన చేపట్టేందుకు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు చేరుకున్నారు. అగ్నిపథ్‌ను రద్దు చేయాలంటూ స్టేషన్ ఆవరణలో నినాదాలు చేశారు. ఆ తర్వాత ఒకటో నంబరు ప్లాట్‌ఫారమ్‌పైకి చేరుకున్ని బయలుదేరేందుకు సిద్దంగా ఉన్న రైలు ఇంజను ఎదుట బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం అంతా సవ్యంగా సాగిపోతుందనునే దశలో ఒక్కసారిగా అదుపు తప్పింది.

**అదుపు తప్పింది**

అప్పటి వరకు ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న యువకుల్లో కొందరు అదుపు తప్పారు. రైల్వే ఆస్తులపై దాడులకు తెగబడ్డారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఇదంతు ఉదయం 9 గంటల సమయంలో మొదలైంది. యువకుల ఆందోళను అదుపు చేసేంత రైల్వే బలగాలు అందుబాటులో లేకపోవడంతో ఒక్కసారిగా అదుపు తప్పిన ఆందోళన బీభత్సంగా మారిపోయింది. నిమిషాల వ్యవధిలోనే ఒకటో నంబరు నుంచి మూడో నంబరు ఫ్లాట్‌ఫారమ్ వరకు రణరంగంగా మారింది.

**అయోమయం**

ఓవైపు ఆవేశంలో ఉన్న యువకులు మరోవైపు వారిని కంట్రోల్ చేసే పరిస్థితి లేకపోవడంతో సికింద్రాబాద్ స్టేషన్ యుద్దక్షేత్రంగా మారిపోయింది. పార్సిల్ కార్యాలయంలోకి చొరబడిన యువకులు అక్కడ చేతికి అందిన వస్తువులను బయటకు తీసుకువచ్చారు. రైల్వ పట్టాలపై వేసి తగుల బెట్టారు. ఇందులో ద్విచక్ర వాహనాలతో త్వరగా మండిపోయే స్వభావం ఉన్న వస్తువులు ఉండటంతో క్షణాల్లో స్టేషన్ ఆవరణలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఎక్కడ ఏం జరుగుతుందో తెలియున అయోమయం నెలకొంది. దీంతో రైళ్లలో ఉన్న ప్రయాణిణులు గందరగోళానికి గురయ్యారు. ప్రయాణం స్టేషన్‌కు వచ్చిన వారు ప్రాణభయంతో పరుగులు తీశారు.

**ఈస్టుకోస్టుకు నిప్పు**

స్టేషన్‌లో దట్టమైన పొగలు అలుముకోవడం, మంటలు వ్యాపించడంతో ఇక ఆందోళనకు అడ్డే లేకుండా పోయింది. అరగంట పాటు స్టేషన్‌లో ఏం జరుగుతుందో తెలియకుండా పోయింది. దీంతో ఆందోళనకారులు మరింతగా రెచ్చిపోయారు. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు పెట్టారు. ముఖ్యంగా ఆ రైలులో పార్సిల్ కౌంటర్ తెరిచే ఉంటంతో మంటలు త్వరగా వ్యాపించాయి. క్షణాల్లోనే ఇతర బోగీలకు చేరుకున్నాయి. దీంతో సికింద్రాబాద్ స్టేషన్ అంతా నల్లని దట్టమైన **(మిగతా 2లో..)**

# అగ్నిపథ్ పై నేడు భారత్ బంద్

కేంద్రం తాజాగా ప్రకటించిన అగ్నిపథ్ పథకంపై ఆర్మీ ఉద్యోగార్థులు విధ్వంసం సృష్టిస్తున్నారు. ఈ పథకంపై యువత నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కేవలం నాలుగేళ్లు సైనిక సర్వీసులో ఉంచి.. ఆ తరువాత ఇంటికి పంపిస్తే తమ భవిష్యత్తు ఏంటి? అని ప్రస్తుతం ఆర్మీ పరీక్షలకు సిద్ధమవుతున్న చాలా మంది అభ్యర్థులు నిరసనలు చేస్తున్నారు. ఈ ఆర్మీ పథకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా ఆర్మీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో ఈ అగ్నిపథ్ పథకంపై తీవ్రస్థాయిలో నిరసనలు కూడా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే జూన్ 18వ తేదీన భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. బీహార్, యూపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఉద్యోగార్థులు ఆందోళనలు చేస్తుండగా.. బీహార్ లోని ఆర్జెడి ఆధ్వర్యంలోని ప్రతిపక్ష పార్టీలు ఈ బంద్ కు మద్దతు ఇచ్చాయి.

# రేపు పాలిసెట్ ఫలితాలు



ఏపీ పాలిసెట్-2022 ఫలితాలను జూన్ 18వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ ఫలితాలను శనివారం ఉదయం 9:15 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విజయవాడలోని గేట్ వే హొటల్‌లో విడుదల చేయనున్నారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మే 29వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాలీసెట్‌ను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ నిర్వహించిన విషయం తెల్సిందే. ఇప్పటికే పాలిసెట్-2022 ఆన్సర్ కీని కూడా ఎస్‌బీటీఈటీ విడుదల చేసింది. ఈ ఫలితాలను విడుదల చేసిన రోజే ర్యాంక్ కార్డ్ కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డ్ తెలిపింది. రిజిస్ట్రేషన్ వివరాలు, పుట్టిన తేదీని నమోదు చేసుకొని ఈ ఫలితాలను పొందవచ్చును.

# స్కూళ్లపై సచివాలయాల పెత్తనం..




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: విద్యాశాఖలో విపరీత ధోరణులకు ఏపీ ప్రభుత్వం తెరతీస్తోంది. తాజాగా పాఠశాలలపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి పెత్తనం అప్పగించాలని నిర్ణయించింది. పాఠశాలలను వారానికి ఒకసారి తనిఖీ చేసే అధికారాలను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అప్పగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. పాఠశాలల పర్యవేక్షణకు మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారి పోస్టులు భర్తీచేయకుండా పాఠశాలల తనిఖీ అధికారాలను సచివాయాల సిబ్బందికి అప్పగించడాన్ని టీచర్లు వ్యతిరేకిస్తున్నారు. ఇక.. సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో సంబంధిత ఎడ్యుకేషన్ అసిస్టెంట్, మహిళా పోలీసులకు తనిఖీ అధికారాలను కట్టబెట్టారు. తనిఖీ వివరాలను స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ( ఎస్ఓపీ ) ప్రకారం సంబంధిత యాప్ వివరాలను ఫొటోలతో అప్‌లోడ్ చేయాలి. వారం వారం తప్పకుండా వీరు పాఠశాలలను తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎవరెవరు ఏమి తనిఖీ చేయాలో కూడా ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. వార్డు ఎడ్యుకేటర్ అసిస్టెంట్ / వార్డు **(మిగతా 2లో..)**


మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.

డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.

పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

# నిరుద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

జాబ్ క్యాలెండర్‌లో భాగంగా రిక్రూట్ చేసిన పోస్టుల వివరాలను సీఎం జగన్‌కు అధికారులు నివేదించారు. బ్యాక్‌లాక్ పోస్టులు, ఏపీపీఎస్సీ, వైద్య, ఆరోగ్య – కుటుంబ సంక్షేమశాఖ, ఉన్నత విద్య తదితర శాఖల్లో జరిగిన, జరుగుతున్న రిక్రూట్ మెంట్‌ను సమగ్రంగా సీఎం జగన్ సమీక్షించారు.

2021–22లో 39,654ల పోస్టుల భర్తీ:

2021–22 ఏడాదిలో 39,654 పోస్టులను భర్తీచేసినట్టుగా వెల్లడించిన అధికారులు.ఒక్క వైద్య ఆరోగ్యశాఖలోనే 39,310 పోస్టులు భర్తీ.గుర్తించిన 47,465 పోస్టుల్లో 83.5 శాతం పోస్టుల రిక్రూట్‌మెంట్ ఈ ఒక్క ఏడాదిలో పూర్తి. 16.5శాతం పోస్టులను, అంటే సుమారు 8వేల పోస్టులు ఇంకా భర్తీచేయాల్సి ఉంది. భర్తీచేయాల్సిన పోస్టుల్లో 1198 పోస్టులు వైద్య ఆరోగ్యశాఖలోనే ఉన్నాయి.

రిక్రూట్ మెంట్‌పై సీఎం ఆదేశాలు..

2021–22 ఏడాదిలో 39,654 పోస్టులను భర్తీచేశాము. వైఎ?స్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26లక్షల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇచ్చాము. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంద్వారా మరో 50వేలమందిని ప్రభుత్వంలోకి తీసుకున్నాము. ఇలా పలు శాఖల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరిగింది.

జాబ్ క్యాలెండర్‌లో నిర్దేశించుకున్న పోస్టుల్లో ఇంకా భర్తీ కాకుండా మిగిలిన పోస్టుల రిక్రూట్‌మెంట్‌పై కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను సీఎం జగన్ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో మిగిలిన పోస్టులను ఈ నెలాఖరులోగా, ఉన్నత విద్యాశాఖలో అసిసోయేట్ ప్రొఫెసర్ పోస్టులను సెప్టెంబరులోగా, ఏపీపీఎస్సీలో పోస్టులను మార్చిలోగా భర్తీచేయాలని సీఎం జగన్.. అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న సమయంలోగా ఈ పోస్టులను భర్తీచేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా, వైద్యంపై చాలా డబ్బు వెచ్చించి ఆస్పత్రులు, విద్యాలయాలు కడుతున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఇక్కడ ఖాళీలు భర్తీచేయకపోవడం సరికాదు. భర్తీ చేయకపోతే వాటి ప్రయోజనాలు ప్రజలకు అందవు అని సీఎం జగన్ తెలిపారు. ఉన్నతవిద్యలో టీచింగ్ పోస్టుల భర్తీలో పారదర్శకత, సమర్థతకు పెద్ద పీటవేసేలా నిర్ణయాలు ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. రెగ్యులర్ పోస్టులు అయినా, కాంట్రాక్టు పోస్టులు అయినా పారదర్శకంగా నియమకాలు జరగాలి. దీనికోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

పోలీస్ రిక్రూట్‌మెంట్‌పై యాక్షన్ ప్లాన్..

పోలీసు ఉద్యోగాల భర్తీపైన కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. పోలీసు విభాగం, ఆర్థికశాఖ అధికారులు కూర్చొని వీలైనంత త్వరగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో సీఎంకు నివేదించాలన్న చెప్పారు. కార్యాచరణ ప్రకారం క్రమం తప్పకుండా పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి డీజీపీ కే వీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎం ఎం నాయక్, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్త, జీఏడీ కార్యదర్శి (సర్వీసులు మరియు హెచ్‌ఆర్‌ఎం) హెచ్ అరుణ్ కుమార్ ఇతర ఉన్నతాధి. కా ం ో ు ల ు హాజరయ్యారు.

## ఐక్యత ఎండమావేనా..?

(మొదటి పేజీ తరువాయి)

గెలుచుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన అభ్యర్థి సురక్షితంగా రైసినా హిల్స్‌కు చేరుకుంటారు.మమతా బెనర్జీ సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ, నవీన్ పట్నాయక్‌కు చెందిన బిజెడి, తెలంగాణ రాష్ట్ర సమితి, జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్, అకాలీదళ్, పవన్ చామ్లింగ్ పార్టీ ఎస్‌డిఎఫ్‌లకు ప్రాతినిధ్యం వహించినందున ఆ అవకాశం బలంగా ఉంది.అయితే అధికార బీజేపీ మాత్రం ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి సిద్దంగా లేదు. అందుకే రాష్ట్రపతి ఎన్నికలకు ముందు వివిధ పార్టీలతో మాట్లాడే బాధ్యతను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అప్పగించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు కోరేందుకు రాజ్‌నాథ్ బుధవారం అన్ని పార్టీల నాయకులతో ఫోన్లో మాట్లాడారు.తదుపరి సమావేశం జూన్ 21న జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. బుధవారం జరిగిన సమావేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యక్తి రాష్ట్రపతి పదవికి అవసరమని తీర్మానం చేశారు. అయితే ఆహ్వానితుల్లో ఐదుగురు సభకు రాకపోవడంతో సభ వెలవెలబోయింది. ఈ పార్టీలలో ఆమ్ ఆద్మీ పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్, అకాలీదళ్ ,కాంగ్రెస్ ఉన్నాయి.బీఎస్పీ, టీడీపీలు కూడా ఈ సమావేశానికి హాజరుకాకపోవడంతో పాటు బీఎస్పీ, టీడీపీ వంటి పార్టీలు కూడా తమకు ఆహ్వానం అందకపోవడంతో సమావేశానికి హాజరు కాలేదు. ఈ సమావేశంలో మమతా బెనర్జీ మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దర్యాప్తు సంస్థల ద్వారా ప్రతిపక్ష రహిత భారతదేశాన్ని రూపొందించే ఎజెండాపై బిజెపి పనిచేస్తోందని ప్రతిపక్ష నాయకులను మాత్రమే సెలెక్టివ్‌గా టార్గెట్ చేస్తున్నారని అన్నారు.

## స్కూళ్లపై సచివాలయాల పెత్తనం..

(మొదటి పేజీ తరువాయి)

ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరి పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు పరిశీలించాలి.ఎక్కువ రోజులు పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులపై ఫోకస్ పెట్టి వారు తిరిగి హాజరయ్యేలా చూడాలి. నాడు-నేడు పథకం కింద పాఠశాలలకు కల్పించిన వసతులు, వాటి నాణ్యత, వినియోగిస్తున్న సామగ్రిని పరిశీలించాలి. మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించడంతో పాటు విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేశారా లేదా ఇస్తే విద్యార్థులు వినియోగిస్తున్నారా లేదా అనేది పరిశీలించాలి. పాఠశాలల భద్రత, విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ఫోకస్ పెట్టి తనిఖీలు నిర్వహించి ప్రత్యేక యాప్ లో వివరాలన్నింటిని నమోదు చేయాలి. మహిళా పోలీసులు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కనీసం నెలకు ఒకసారి తనిఖీ చేయాలి. వీరు పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, ప్రమాణాలు, దిశ మొబైల్ అప్లికేషన్, బాల్య వివాహాలను నిరోధించడం, పోక్సో చట్టం తదితర వాటి వివరాలను తనిఖీ చేసి యాప్లో వివరాలు నమోదు చేయాలి. పాఠశాలలు తనిఖీ అధికారాలను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అప్పగించడంపై టీచర్లలో వ్యతిరేక వ్యక్తం అవుతున్నది.

## వరలక్ష్మి ఫెర్టిలిటీ మెటర్నిటీ ఆసుపత్రి లో అరుదైన ఘటన



చిలకలూరిపేట:17-జూన్(ప్రజాపాలన ప్రతినిధి) పట్టణం లోని రైతు బజార్ ఎదురుగా ఉన్నటువంటి వరలక్ష్మి ఫెర్టిలిటీ%ం% మెటర్నిటీ ఆసుపత్రి లో శుక్రవారం అరుదైన ఘటన చోటు చేసుకుందని డాక్టర్ గరికపాటి వరలక్ష్మి కొమ్మినేని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరాల ప్రాంతానికి చెందిన దంపతులకు ఒకే కాన్పులో టెస్ట్ ట్యూబ్ బేబీ ద్వారా కవల పిల్లలు పుట్టారని పేర్కొన్నారు. చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో తొలిసారి వరలక్ష్మి ఆసుపత్రి లో ఇదే ప్రప్రథమము,ఆసుపత్రి నెలకొల్పి సుమారు రెండున్నర సంవత్సరాలు కావస్తుంది. సుమారు 30కి పైచిలు ఐవిఎఫ్ ద్వారా దంపతులకు పిల్లలు పుట్టారని అన్నారు. తమ ఆసుపత్రిలో ఇద్దరు కవల పిల్లలు పుట్టడం చాలా సంతోషం దాయకం ఆన్నారు. చీరాల ప్రాంతాలకు చెందిన దంపతులు ఇద్దరు మాట్లాడుతూ చెన్నై ,హైదరాబాద్ లాంటి పెద్దపెద్ద ఆసుపత్రుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కలేదని, వరలక్ష్మి ఆస్పత్రికి వచ్చిన తర్వాత తమకు ఇద్దరు కవల పిల్లలు పుట్టారని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. లక్షలరూపాయలు ఖర్చు పెట్టిన కొన్ని ఆస్పత్రుల వారు ఫలితాలను ఇవ్వలేకపోయాని అతి తక్కువ వైద్య ఖర్చుతో సహాయం చేసిన డాక్టర్ సేవలను మర్చిపోలేమని కొనియాడారు. కుటుంబసభ్యుల్లో ఆనందభాష్పాలు వ్యక్తపరచటమే కాకుండా నూతన ఉత్సాహంతో ఉన్నారని వారు తెలిపారు.

## మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



చిలకలూరిపేట 17-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) :మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్ డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తన పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి షేక్.గౌస్ అధ్యక్షత వహించారు.ఇందుకు సంబంధించి బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని, వారు కోరారు. వ్యాఖ్యలు ఇస్లాం సిద్ధాంతాన్ని నమ్మిన కోట్లాది మంది హృదయాలను గాయ పరిచయాన్ లోక్ సత్తా నాయకులు ఎం. భానుప్రసాద్ అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని దేశ బహిష్కరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, సీమాంధ్ర సాధన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. అల్లాబక్షు, ఆర్ జె పి నియోజవర్గ ఇన్చార్జి షేక్. ఆలీ, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మస్తాన్ వలి, షేక్.బాబు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు అపార అవకాశాలు

గుంటూరు. జూన్ 27.(ప్రజాపాలన.ప్రతినిధి)సైన్స్, టెక్నాలజీ రెండు అంశాలతో విద్యనభ్యసిస్తున్న డిగ్రీ కళాశాలకు ఉద్యోగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని టీసీఎస్ వైస్ చైర్మన్, గ్లోబల్ హెడ్ శ్రీనివాస చక్రవర్తి పేర్కొన్నారు. ప్రముఖ బహుళజాతి సంస్థ టీసీఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యూత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం' కింద విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీని ద్వారా టీసీఎస్ నుండి ఒక టీమ్ కళాశాలకు వచ్చి.. విద్యార్థులకు నైపుణ్యాలను బోధించి, ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ నియమకాలు చేస్తున్నట్లు చెప్పారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో 20 కళాశాలలతో ఒప్పందం ఉండగా.. నేడు గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలతో టీసీఎస్ (ఎమ్ఓయూ) కుదుర్చుకున్నట్లు చెప్పారు. శుక్రవారం కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరై, మాట్లాడుతూ.. టీసీఎస్ వారు అందిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకుని మంచి పట్టుదలతో ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ హెడ్ సునీల్ జోసెఫ్, ఏపీ హెడ్ చంద్రకోడూరు, కళాశాల ప్రిన్సిపాల్ వి.అనురాధ, విజ్ఞాన్ నిరులా కళాశాల ప్రిన్సిపాల్ రాధిక పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక త్రవ్వకాలు ఆపాలి: గ్రామ రైతులు



పెనుగంచిప్రోలు జూన్17 ప్రజాపాలన ప్రతినిధిఅక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలి అంటూ రైతులు ధర్నా చే సిన సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది, అని గం డ్లపాడు గ్రామంలోని మునేరు నుంచి జేపీ గ్రూప్స్ ఆఫ్ కంపెనీ వారు అక్రమంగా, భారీ యంత్రాలు, భారీ వా హనాల సహాయంతో ఇసుక త్రవీ తీసుకు వెళుతుం డగా అడ్డుకున్న అనిగండ్లపాడు గ్రామ రైతులు, ము న్నేరు లో 18 అడుగుల లోతు గుంటల పెట్టి ఇసు కను తోడుతుంటే, భవిష్యత్ తరాల వారికి జల వన రుల సమస్య ఏర్పడుతుందని, అదేవిధంగా అనిగం డ్లపాడు,శివాపురం గ్రామానికి మంచి నీరు అందించే బోర్డులు పక్కనే ఉన్నందువలన మంచినీటి ఎద్దడి ఏ ర్పడుతుందని, పంట పొలాల్లో బోర్లు నీరు అడుగంటి పోతాయని, అదేవిధంగా మున్నేరు వరద వచ్చిన ప్పుడు, తమ తమ పొలాల్లో ఇసుక మేట పెడుతుం దని, రోడ్లు అధ్వానంగా తయారవుతాయని, ఇన్ని సమస్యలు ఉ ండటం వలన ఇక్కడి నుంచి ఇసుకను త్రవ్వనివ్వము అని గ్రామ రైతులు ధర్నాకు దిగారు, గతంలో పెనుగంచిప్రోలు తాసిల్దార్ ఈ రేవు నుంచి ఇసుక త్రవీ తీసుకొని పోకుండా,షారతులు పెట్టి రహ దారిలో ట్రాక్టర్లు పోకుండా గాడికూడా తీఇంచారు, మ రి ఇప్పుడు ఇక్కడ ఎలా అనుమతి ఇచ్చారని రైతు లు ఆందోళన వ్యక్తం చేశారు,రైతులు ఈ సమస్యను స్థా నిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దృష్టికి తీ సుకువెళ్లగా, వెంటనే ఆయన స్పందించి అక్కడ ఎటు వంటి ఇసుక త్రావకాలు లేకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు, వెంటనే స్పందించిన స్థానిక ఎ స్ఐ హరిప్రసాద్ మరియు వారి సిబ్బంది అక్కడకి చే రుకొని ఇక నుంచి ఇక్కడ ఎటువంటి ఇసుక తవ్వకా లు జరపకూడదు అని వారిని ఆదేశించారు,అదే వి ధంగా ఇక్కడ నుంచి ఎటువంటి ఇసుక తవ్వకాలు జరగవు అని రైతులకు హామీ ఇచ్చారు, శాంతించిన రైతులు ఎస్ఐ హరిప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో వైఎస్ఆ ర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షు లు గంగూరి.ప్రసాద్, శ్రీ తిరుపతమ్మ దేవస్థానం మా జీ చైర్మన్ అత్తులూరి. అచ్చితారావు, సిపిఐ సీనియర్ నాయకులు వల్లం కొండా.బ్రహ్మం, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్. జాన్మయా, మాజీ నీటి సంగం అ ధ్యక్షులు గింజుపల్లి.శ్రీనివాసరావు,సీనియర్ నాయకు లు దోసపాటి.దానయ్య,మరియు గ్రామంలోని రైతు లు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ప్రత్తిపాటి



చిలకలూరిపేట :17-జూన్(. ప్రజా పాలన ప్రతినిధి) మండలం, బొప్పూడి గ్రామంలో ని గుంటూ సుబ్బారావు గారి మనుమరాలు ఓణీల ఫంక్షన్ కు విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివ రావు గారు , నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు గారు,చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ గారు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణలి లిగారు, యడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు గారు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాస్ రావు గారు , తిరుమలశెట్టి శ్రీనివాసరావు గారు, నాగేశ్వరరావు గారు, గుంటూ కోటేశ్వరరావు గారు, శ్రీకాంత్ గారు , గిరి గారు తదితర గ్రామా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణం, 27వ వార్డు నందు సుంకర మురళి గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు.లిఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు,నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు,చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ గారు, ఎడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు గారు ,తిరుమల శెట్టి శ్రీనివాసరావు గారు, కాకరపర్తి సాంబయ్య (మసాలా సాంబయ్య ) ,శీలం నాగేశ్వరరావు గారు, నల్లమోతు వెంకాయమ్మ గారు, కాకరపర్తి రజిని గారు తదితర గ్రామా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి: కౌన్సిలర్ జంగా సుజాత



చిలకలూరిపేట పట్టణం, 38వ వార్డు మదర్ థెరిస్సా కాలనీలో వార్డు కౌన్సిలర్ జంగా సుజాత, జంగా వినాయక రావుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ క్రియశీలక పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుజాత మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేవలం 100/- రూపాయల నామ మాత్రపు స్వల్ప రుసుముతో, 2,00,000/- వ్యక్తిగత ప్రమాద బీమాతో పాటుగా రెండు సంవత్సరాల పాటు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వాలను, ఐ-టిడిపి సభ్యులు కొండా శ్రీను, నరవర్యబాలాజీ సింగ్, షేక్ మహమ్మద్ రఫీ లు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ నాయకులు ఆరెకట్ల భూలక్ష్మి, షేక్ నాగూర్ మీరావలి,యం.డి అల్లాభక్షు(అచ్చా), రమవతు దుర్గా నాయక్, బొజ్జా వెంకటేశ్వర్లు,అంగులూరి గురవయ్య, జక్కుల యలమంద, బొజ్జా శివ తదితరలు పాల్గొన్నారు.

## రణరంగం

(మొదటి పేజీ తరువాయి)

పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ఈస్ట్‌కోస్టుతో పాటు అజంతా, ఒక ఎంఎంటీఎస్ రైలు బోగీలు మంటల్లో కాలిపోయాయి.

**అప్రమత్తం**

ఒక్కసారిగా చెలరేగిన ఆందోళనతో ఇటు రైల్వే అధికారులు, అటు రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే రైళ్లను ఎక్కడిక్కడే నిలిపేశారు. స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు ఇతరులను బయటకు పంపించారు. రాష్ట్ర పోలీసులు బలగాలను అక్కడికి రప్పించారు. అయితే అప్పటికే స్టేషన్‌లో భీతావహ వాతావరణ పరిస్థితి నెలకొంది. లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చే పరిస్థితులు కూడా కనిపించకపోవడంతో ఆందోళన కారులకు పోలీసులు ?నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.

**ఫర్నీచర్ ధ్వంసం**

ఒకటి నుంచి మూడో నంబరు వరకు ఫ్లాట్‌ఫారమ్స్‌పై భారీగా ఆస్తి నష్టం జరిగింది. స్టేషన్‌పై ఉన్న కేఫ్‌టేరియాలో కూడా ధ్వంసం అయ్యాయి. లైట్లు, సీసీ కెమెరాలు, చెత్త కుండీలు ఇలా ఫ్లాట్‌ఫారమ్‌పై కనిపించిన వస్తువులు ధ్వంసం అయ్యాయి. మరోవైపు స్టేషన్ బయట కూడా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆందోళనలకు బయపడిన ప్రయాణికులు కొందరు తమ వస్తువులను స్టేషన్ ఆవరణలోనే వదిలేసి బయటకు పరుగులు తీశారు. మరికొందరు తమ వాళ్లు తప్పిపోయారంటూ ఆందోళన చెందారు. చివరకు ఉదయం 10:30 గంటల సమయంలో పరిస్థితి అదుపులోకి వస్తోంది. అయితే ఈ ఘటనతో తమకు సంబంధం లేదని ఎన్ఎస్‌యూఐ ప్రకటించింది.

**టియర్‌గ్యాస్**

పదిన్నర తర్వాత పోలీసుల బలగాలు భారీగా చేరుకున్నాయి. దీంతో పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. మరోవైపు స్టేషన్‌కు చేరుకున్న ఫైర్ ఫైటర్లు మంటలను అదుపు చేసే పనిలో ఉన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఈ ఆందోళనలో ఇద్దరు మరణించినట్టు వార్తలు వస్తున్నాయ్.

## మునిసిపల్ కమిషనర్ గోవిందరావు ను కలసిన టీడీపీ కౌన్సిలర్లు టీడీపీ నాయకులు



చిలకలూరిపేట: 17-జూన్(ప్రజ్ఞా పాలన ప్రతినిధి) మునిసిపల్ కమిషనర్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన చుక్కల గోవిందారావు ను శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసిన మునిసిపల్ టీడీపీ కౌన్సిలర్లు టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ గెలిచిన వార్డుల పరిధిలోని శానిటేషన్ మంచినీటి సరఫరా తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం జరిగే విధంగా చూడాలని కోరడంతో పాటు ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా స్లం ఏరియా లో నాణ్యమైన మినరల్ వాటర్ పంపిణీ చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరిన తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు శ్రీనివాసరావు కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి కొత్త కుమారి కంచర్ల కరుణ జంగా సుజాత కనమర్లపూడి. లక్ష్మీ తిరుమల రాయని హరిత కునాల ప్రమీల . పార్టీ నాయకులు అజారుద్దీన్ జానీ భాష తదితరులు ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ తప్పకుండా మీరు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అని వారు తెలిపారు పాల్గొన్నారు

# వైకాపాలో కార్పొరేట్ పదవులు మాదిగలకు కేటాయించరా..?

## ప్రభుత్వాలు మారిన మాదిగల తల రాత మారదా..?
## వైకాపా లో నైనా మాదికల కు న్యాయం జరిగేనా ..?
## ఓట్లు మీవి...సీట్లు మావి అన్నట్టుగా మాదిగల పరిస్థితి





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 17. (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎస్సీల అయిన మాల, మాదిగ రెండు కులాల నాయకులు పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్ట పడుతున్నారు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారి శాయశక్తులా కృషి చేస్తున్నారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ లో మాలలకు ఇస్తున్న గౌరవం,పదవులు మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వడం లేదనేది చర్చంశనీయంగా మారింది. ఇటీవల కాలంలో వై ఎన్ ఆర్ కాంగ్రెన్ పార్టీ నామినేటెడ్ పదవులు,డైరెక్టర్ పదవులు రాష్ట్రంలో మాలలకి ఇచ్చిన ప్రాధాన్యత...మాదిగలకు ఇవ్వడం లేదేనేది ప్రస్ఫుటంగా కనిపిస్తుంది, నరసరావుపేటలో వందేళ్ల చరిత్ర గల మున్సిపాలిటీ లో కూడా ఇంతవరకు ఎస్సీలకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వకపోవడం అలాగే నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కూడా ఎస్సీ వర్గాలకు ఇవ్వకపోవడం దళితులను మనోవేదనకు గురిచేస్తుంది, నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ కోసం మాదిగలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడైన కందుల ఎజ్రా ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.మొదటి నుండి స్థానిక ఎమ్మెల్యే కి అత్యంత విశ్వాస పాత్రుడు కార్యకర్తగా... మాదిగల కు నాయకుడు గా అనేక పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్నాడు. విద్యావంతులైన కందుల ఏజ్రా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి స్నేహంగా ఉంటూ వారి అభిమానాన్ని పొందుతున్న వ్యక్తి. ఎన్నికలలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ఎజ్రా .మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఆశించడం తప్పేమీ లేదని మాదిగల నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అన్ని కులాల వాళ్ళు మున్సిపల్ చైర్మన్ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులు అనుభవించి ఉన్నారు. కానీ కేవలం దళితులకు సంబంధించిన వ్యక్తులను మాత్రం మాదిగ సామాజిక వర్గాల వారికి కేటాయించకపోవడం కొంత ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. మాదిగలను కార్పొరేట్ పదవులకు ఎందుకు దూరం చేస్తున్నారు అర్థం కాని ప్రశ్న. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని పార్టీల వారు ఇప్పటివరకు మాదిగలను మోసం చేస్తూనే ఉన్నారు. ఎన్నికల అప్పుడు వర్గీకరణ కట్టుబడి ఉన్నామంటూ వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటు చేసిన వాగ్దానాలను మర్చిపోయి మాదిగలను మోసం చేస్తున్నారు. ఓట్లు మీవి, సీట్లు మావి అన్నట్లుగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో గెలిచే నాయకులకు మాదిగ ఓట్లు కీలకమైనవి, అలాంటిది ఎన్ని సంవత్సరాలు గడిచిన మాదిగలకు మార్కెట్ యాడ్ చైర్మన్ పదవి ఎందుకు కేటాయించ లేదో అని పలువురు సందేహాలు వెలిబుచ్చుతున్నరు , ఇప్పటికైనా పార్టీ పెద్దలు, నాయకులు మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలని మాదిగలు కోరుతున్నారు. కందుల ఏజ్రా కు నియోజకవర్గంలోని మాదిగ పల్లె లోని మాదిగ సోదరుల సపోర్ట్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కందుల ఎజ్రా కు కేటాయించాలని ముక్తకంఠంతో పిలుపు ఇస్తున్నారు. ఇప్పటికైనా మాదిగ సోదరులు నిద్రలేచి న్యాయపరమైన మాదిగలకు రావాల్సిన సీట్లను కేటాయించే విధంగా పోరాడాలని మాదిగ నాయకులు పిలుపునిస్తున్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన... రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి): కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రావులపాలెం మండలం కొమరాజులంక కు చెందిన అప్పన్న సత్యవతి(55), వెంకటలక్ష్మి(40), మహేష్(20) ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. వీరి మృతదేహాలను కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, %ా×%, డాక్టర్లతో మాట్లాడి జరగవలసిన కార్యక్రమాలు తొందరగా పూర్తి చేయాలని సూచనను ఇచ్చిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు మరియు నియోజకవర్గ బాద్యులు బండారు సత్యానందరావు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలకు ఏకష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు.

## ఈ ప్రభుత్వం వచ్చాక అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారు: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య




చందర్లపాడు జూన్17 ప్రజాపాలన ప్రతినిధి: ఈ క్రాఫ్ న మోదులో జరిగిన అవకతవకల వలన పంట భీమా రాని రైతులను ఆదుకోవాలనిమాజీ శాసనసభ్య రాలు తంగిరాల సౌమ్య మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ వారి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేసి తహ సిల్దార్ కి స్థానిక తే దేపా నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ విధానం పూర్తిగా నిర్వీర్యం చేశారు నిజంగా నష్టపోయిన రైతు లకు బదులు వైసీపీ కార్యకర్తలు,వైసీపీ సానుభూతి పరులకు మాత్రమే పంటనష్టం అందిందిరెవెన్యూ అ ధికారులు వ్యవసాయ అధికారులు కలిసి చేయాల్సిన పనిలో పూర్తిగా విఫలం అయ్యారని ఎద్దేవా చేశా రు.వైసీపి నాయకుల కనుసన్నల్లో వుండే వివిఎ లను ఆధారంగా వాలంటీర్ల సహాయంతో లబ్ధిదారుల జా బితా తయారు చేస్తున్నారన్నారునిజంగా నష్టపో యిన రైతుని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ము ఖ్యంగా కొడవటికల్లు ,పొక్కునూరు గ్రామాల్లో మిర్చి రైతులు ఎక్కువమంది ఉన్నారు.నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేవరకు తెలుగుదేశం పోరాటం చేస్తుంది అండగా వుంటుందని తెలియజేశారు.

## త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా బైక్ నడిపితే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ నాగేంద్ర రావు



నరసరావుపేట జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట పట్టణంలో త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా బైకులు నడిపిన, ఆటో డ్రైవర్లు రూల్స్ పాటించక పతే కఠిన చర్యలు తప్పవని నరసరావుపేట ట్రాఫిక్ ఎస్ఐ నాగేంద్ర రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు కూడళ్లలో త్రిబుల్ రైడింగ్ చేస్తున్న మోటార్ సైకిల్ వారిని ఆపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేంద్ర రావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ, నరసరావుపేట డిఎస్పీ ,పట్టణ సిఐ ల వారి ఆదేశాలతో కౌన్సిలింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజు ఒక్కోచోట ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది యువత మోటార్ సైకిళ్లకు సైలెన్స్ లకు రంధ్రాలు పెట్టి పెద్ద శబ్దాలతో నడుపుతున్నారని వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించాలని ట్రాఫిక్ రూల్స్ లను పాటిస్తూ ఆటోలు నడపాలని తెలిపారు. ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఎవరైనా మోటార్ సైకిళ్ళు ఆటోలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగేంద్ర రావు తెలిపారు. వాహనానికి నెంబర్లు ఉండాలని నెంబర్ లేని వాహనాలను సీజ్ చేస్తామని వారు తెలిపారు.

## "గడపగడపకు" కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు



రాజుపాలెం:ప్రజాపాలన ప్రతినిధి : గత మూడేళ్ల కాలంలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని, ప్రభుత్వ ఫలాలను లబ్ధిదారులతో చర్చించి, వివరించి, వినూత్నంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వ పనితీరును సరికొత్తగా ప్రజలకు చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న లిగడపగడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు లిఅంబటి రాంబాబు చురుగ్గా పాల్గొంటున్నారు.లి రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి అంబటి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ కరపత్రాన్ని అందించి.. వారికి అందిన ఆర్థిక సాయం, పథకాల తీరు పై అడిగి తెలుసుకుంటున్నారు. ఎవరికైనా పించన్లు ఇతర పథకాలు అందకపోతే వెంటనే సంబంధిత సచివాలయ సిబ్బందితో చర్చించి కారణాలు తెలియజేస్తున్నారు. అర్హత ఉంటే సంక్షేమ పథకాల లబ్ధి జరిగేలా ఆదేశాలు ఇస్తున్నారు. స్థానిక నాయకులు, ప్రజలు ఆయన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిశీలించి పరిస్కారానికి చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ రావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యులు దొంతిరెడ్డి సునీత రెడ్డి, సర్పంచ్ జ్యోతి, ఎంపిటిసి వీరలక్ష్మి, నాయకులు బాసు లింగా రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి అచ్యుత శివ ప్రసాద్, పులిబండ్ల అశోక్,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది ,వార్డు వాలంటీర్లు ఉన్నారు.

## రెడ్డిపాలెంలో ఎంపిపి ఇంటికి చేరుకొని నూతన వధువు,వరులను ఆశీర్వదించిన ఎంపి లావు. శ్రీకృష్ణదేవరాయలు



పల్నాడు జిల్లా.జూన్ 17.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు కారంపూడి మండలంలోని పెద్దకొదమ గుండ్ల పరిధిలో గల రెడ్డిపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి చేరుకొని ఇటీవల వివాహమైన ఎంపిపి కుమార్తె మేకల. మాధవిరెడ్డి, అల్లుడు వెంకటరామిరెడ్డిలను ఎంపి శ్రీకృష్ణదేవరాయలు ఆశీర్వాదించారు. వివాహ సమయంలో పని ఒత్తిడి కారణంగా కార్యక్రమనికి హాజరుకాలేకపోయానని ఈ రోజు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎంపిపి ఇంటికి చేరుకొని నూతన వధువువరులను ఆశీర్వదించి వారికీ గిఫ్ట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డిపాలెం చేరుకున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలును ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి దంపతులు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరి రేహశ్రీ పుట్టినరోజు సందర్భంగా పులిహోర,150 లీటర్ల మజ్జిగ,పంపిణీ



కారంపూడి...జూన్17...ప్రజాపాలన...ప్రతినిధి :పట్టణములో నీ గాంధీ బొమ్మ సెంటర్ లో వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద ఊటుకూరి సత్యనారాయణ ధర్మపత్ని పద్మజ పుత్రిక రేహశ్రీ పుట్టినరోజు సందర్భంగా పులిహోర 150 లీటర్ల మజ్జిగ పంపిణీ జరిగింది సేవాదళ్ సేవా కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో వాసవి సేవాదళ్ మహిళ కమిటీలో అడిషనల్ ట్రెజరర్ గా పదవిలో కొనసాగుతూ ఈరోజు సేవా కార్యక్రమానికి సహకరిస్తున్నారని దేవతి విజయ తెలిపారు ఈ కార్యక్రమంలో ఊటుకూరి అక్షర ,దేవతి. కామేశ్వరరావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బవిరిశెట్టి. రామారావు సూరే .పరమేశ్వరరావు సేవాదళ్ మహిళ విభాగ్ అధ్యక్షులు గుండా. మల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని. లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి .పుష్పలత కన్వీనర్ బవిరిశెట్టి. సీతామహాలక్ష్మి ఆర్గనైజర్ కజ్జంఅరుణ ఉపాధ్యక్షులు గుండా. ప్రసన్న, బళ్లారి .పార్వతి కోఆర్డినేటర్ గొ%శీ%ట్ల. సూర్యలక్ష్మి డైరెక్టర్ కరాలపాటి.లీల, %ణ%. కృష్ణవేణి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే దోమ కాటు వలన వచ్చే వ్యాధులను నివారించవచ్చు

### చొప్పెల్ల పి. హెచ్.సి వైద్యురాలు సుమలత



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): గృహాల సమీప పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలకాటు నుండి రక్షించుకోవచ్చునని పి హెచ్ సి వైద్యురాలు ఎం సుమలత అన్నారు. కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల పీహెచ్సీ పరిధిలో గల అన్ని గ్రామాల్లో మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా పిహెచ్సి వైద్యురాలు ఎం సుమలత, సువర్చల నాయుడు పర్యవేక్షణలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. దోమ కాటు వలన వచ్చే వ్యాధులు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో దోమకాటు నుండి విముక్తి పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా గృహాల పరిసర ప్రాంతాల్లో మురుగు నీటి కుంటలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని అలాగే పబ్లిక్ డ్రైనులలో వాడకపు నీరు ఎప్పటికప్పుడు బయటకు పోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అవగాహన కల్పించారు. దోమ కాటు వలన వచ్చే జ్వరాలపై అప్రమత్తంగా ఉండి తగు సమయంలో వైద్య సేవలు పొందాలని తెలిపారు. ముందుగా పి. హెచ్.సి ఆవరణలో ఆయా గ్రామాల ఆశ యనమలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎం వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం వి సత్యనారాయణ, కట్ట ప్రసాదు, ఆరోగ్యమిత్ర రమణ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూన్17 ప్రజాపాలనప్రతినిధి మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో కేడీసీసీ నిధులు రూ.9 లక్షల అంచనా విలువ తో నూతనంగా నిర్మించిన ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని శాసన సభ్యులు మొండితోక జగన్ మోహ న్ రావు శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ, జడ్పిటిసి , సర్పంచ్ , ఎంపీటీసీ స భ్యులు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ , సొసైటీ అధ్య క్షులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నా రు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్పూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 18, జూన్ 2022

# 'భారతీయకరణ' అంటే 'కాషాయీకరణ' కాదు!

మనవిద్యా విధానాన్ని 'భారతీయకరణం' చేయాలన్నది భారతీయ జనతాపార్టీ నుంచో, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి నుంచో వచ్చిన ఆలోచన కాదు. గత రెండు దశాబ్దాలుగా అనేకమంది విద్యావేత్తలు భారతీయ విద్యా విధానంలోని ఈ లోపాన్ని గమనిస్తూనే ఉన్నారు, ప్రశ్నిస్తూనే ఉన్నారు. దురదృష్టవశాత్తు చాలామందికి మన విద్యను 'భారతీయకరణం' చేయటం అంటే 'కాషాయీకరణం'గా ఎందుకు స్ఫురిస్తుందో అర్థం కాదు. నిజానికి ఏ రాజకీయ పార్టీ పిలుపుతోనూ నినాదాలతోనూ సంబంధం లేకుండా భారతీయ విద్యను 'అపాశ్చాత్యీకరణ' (డీ–వెస్ట్రన్కైజ్) చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సైన్సు, టెక్నాలజీ రంగాల్లో కన్నా సాంఘిక, సామాజిక, సాహిత్య, వ్యాపార, ఆర్థిక రంగాల్లో ఈ 'అపాశ్చాత్యీకరణం' తక్షణమే చేపట్టాలి. ప్రపంచంలోని అత్యధిక జనాభాగల దేశాల్లో భారతదేశం రెండవది. అనేక వైవిధ్యాలకు, భాషలకు, సంస్కృతులకు నిలయమైన దేశం. అపార ప్రకృతి సంపద కలిగిన ఉపఖండం. భారతదేశం కంటే తక్కువ ప్రదేశాన్ని, జనాభాను కలిగిన యూరప్ దేశాలు గత శతాబ్దంలో అనేక సామాజిక, సాంఘిక, సాహిత్య సిద్ధాంతాలను వెలువరించాయి. ప్రస్తుతం ఆ పాశ్చాత్య సిద్ధాంతాలనే నేటికీ భారతీయ కాలేజీల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ పిల్లలకు బోధిస్తున్నారు. నిజానికి ఈ సామాజిక సిద్ధాంతాలు ఏవీ భారతీయ సంస్కృతిలోని వైరుధ్యాలకు, వైవిధ్యాలకు, సంస్కృతులకు వర్తించేవి కావు. అయినప్పటికీ పాశ్చాత్య సిద్ధాంతాలపైన, పాశ్చాత్య సామాజికవేత్తలపైన వల్లమాలిన అభిమానం ఒలకబోసే మన ప్రొఫెసర్లు తమ విద్యార్థులకు వాటినే బోధించి వాళ్ళను స్వతంత్రంగా ఆలోచించలేని నిస్సహాయస్థితికి నెట్టి వేస్తున్నారు. నిజంగానే ఇంత వైవిధ్యం ఉన్న మన సంస్కృతి నుంచి ఎటువంటి సాంఘిక, సామాజిక సిద్ధాంతాలు రాలేదా, రావా? అమెరికాకు చెందిన ఎడ్వర్డ్ సయీద్ అక్కడి కొలంబియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ఒక అద్భుత పరిశోధనా గ్రంథాన్ని 1978లో వెలికితెచ్చారు. దాని పేరు 'ఓరియంటలిజమ్'. యూరప్, పశ్చిమ దేశాలు తమను తాము నాగరికులమని భావిస్తూ, పారిశ్రామికంగా శాస్త్రీయంగా ఎంతో పురోగమించామని అహంకరిస్తూ, తమను తాము 'సబ్జెక్టులు'గా, తాము పాలించిన తూర్పు దేశాలను 'ఆబ్జెక్టులు'గా అభివర్ణించుకొంటూ, తూర్పు దేశాల సాహిత్యం, సంస్కృతి, భాషలు, నాగరికతపై అధ్యయానికి ప్రత్యేక డిపార్టుమెంటులను తమ యూనివర్సిటీల్లో నెలకొల్పడం గురించిన పూర్వాపరాలు వివరించిన గ్రంథమే– ఈ 'ఓరియంటలిజం'. అందులో భారతదేశమూ ఉంది. భారతీయ భాషలు, సంస్కృతులు, నాగరికత, ఆహారపు అలవాట్లు, కళలు ఇలా పలు రంగాలపై వారు ఈ 'ఓరియంటల్ స్టడీస్' డిపార్టుమెంటులో అధ్యయనం చేసేవారు. మన దేశం బానిసత్వంలో ఉన్నప్పుడూ, ఆ తర్వాత కూడా ఆ దేశాలకు ఇక్కడి నుంచి వెళ్ళినవారు ఈ యూనివర్సిటీల్లోని ఈ శాఖల్లోనే శిక్షణ పొంది భారతదేశానికి తిరిగి వచ్చేవారు. అనేక భారతీయ, ప్రాచ్య దేశాల సంస్కృతులను పాశ్చాత్య నాగరికతలో ఆవిష్కారమైన సామాజిక సిద్ధాంతాలతో పరిశీలించి ఆ పరిశీలనల ఆధారంగా మన దేశ వైవిధ్యాలను, సంస్కృతులను, సాహిత్యాన్ని, కళలను విమర్శించేవారు. ఒక్కోసారి ఈ విమర్శలు ఎంతో వక్రీకరణకు దారితీసేవి. అయినా మన భారతీయ విశ్వవిద్యాలయాల్లోని ఆచార్యులు, అధ్యాపకులు పిల్లలకు అవే బోధించేవారు. ఎడ్వర్డ్ సయీద్ 'ఓరియంటలిజమ్' గ్రంథం అనేకమంది పాశ్చాత్య ప్రొఫెసర్‌లను ఆలోచింపచేసింది. "ఎంత మాత్రం సంబంధంలేని నాగరికతల నుంచి ఉద్భవించిన సామాజిక సిద్ధాంతాలు మరో దేశానికి ఎలా వర్తిస్తాయి?" అని ఆలోచించసాగారు. అంతేగాదు, తమ 'యూరో సెంట్రిక్' పద్ధతిలోనూ, పరిశోధనల్లోనూ తీవ్ర లోపాలున్నట్లు గుర్తించటం మొదలుపెట్టారు. అదే సమయంలో థామస్ ఖున్ అనే మరో అమెరికన్ శాస్త్రవేత్త 'వెస్టర్న్ సైంటిసిజమ్' అనే పాశ్చాత్య అహంభావాలను దెబ్బతీస్తూ 'స్ట్రక్చర్ ఆఫ్ సైంటిఫిక్ రివల్యూషన్స్' అనే అద్భుత పరిశోధనా గ్రంథాన్ని 1962లో ఆవిష్కరించారు. దీనివలన 'సైంటిసిజమ్' అనే దాని పరిమితులు పాశ్చాత్య శాస్త్రవేత్తలకు బాగా అవగాహన అయ్యాయి. అంటే పాశ్చాత్య శాస్త్రీయ ఆవిష్కరణలు అన్నీ విశ్వజనీయం కావు. విజ్ఞాన శాస్త్రపరిశోధనలు అన్నీ సరళరేఖలో వెళ్ళవు, సర్వ కాలీనం అంతకంటే కావు. ఈ గ్రంథాల వల్ల అనేక మంది శాస్త్రవేత్తలు పాశ్చాత్య శాస్త్ర పరిశోధనల్లోని 'శాస్త్రీయత' పరిమితులను గుర్తించారు. సైన్సు రంగం కంటే ముఖ్యంగా సామాజిక, సాంఘిక, రాజకీయ, సాహిత్య, ఆర్థిక రంగాల్లో ఈ పరిమితులు ఎక్కువ. ఈ క్రమంలోనే అమెరికాకు చెందిన జేమ్స్ కుర్రాన్, పార్క్ మ్యూలింగ్‌లు 2000 సంవత్సరంలో అపాశ్చాత్యీకరణపై తొలి పుస్తకాన్ని ప్రచురించారు. ఈ 'డి-వెస్ట్రన్కైజేషన్' ద్వారానే విద్య 'అంతర్జాతీయం'గా పరిణమిస్తుంది అన్న భావన చాలామంది పాశ్చాత్య ఆచార్యులలో, విశ్వవిద్యాలయాల్లో వ్యక్తమయింది. సరిగ్గా ఇదే సమయంలో చైనా, హాంగ్‌కాంగ్, జపాన్, గల్ఫ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు 'అపాశ్చాత్యీకరణ'పై పరిశోధనలను ముమ్మరం చేశాయి. 2012లో శాంతావేణుగోపాలనాయర్ 'ది గేజ్ ఆఫ్ ది వెస్ట్ అండ్ ఫ్రేమింగ్స్ ఆఫ్ ది ఈస్ట్' అనే పుస్తకాన్ని వెలువరించింది. ఇందులో 'ఓరియంటలిజమ్' అసలు ఎలా ఉండాలో, దాన్ని పాశ్చాత్య దేశాలు ఎలా మార్చాయో ఎడ్వర్డ్ సయీద్‌ను ఉటంకిస్తూ ప్రముఖుల వ్యాసాలు పొందుపరచటమేగాక, భారతీయమైన ఎన్ని విశేషాలు భారతీయ సంస్కృతినుంచే ఎలా వివరించాలో పొందుపరచింది. నిజానికి నూటికి 70%--%80 శాతం యూరప్, అమెరికా దేశాల సంస్కృతి ఒకే రీతిగా ఉంటుంది. వాటిని 'హోమోజినియస్' సొసైటీస్ అని అంటారు. కాని భారతదేశంలో ప్రాంతానికీ ప్రాంతానికీ మధ్య సంస్కృతి చాలా భిన్నంగా ఉంటుంది. ఇలాంటి భిన్న సంస్కృతి కలిగిన సమాజాలను 'హెటిరోజినస్' సొసైటీలు అంటారు. అలాంటప్పుడు యూరప్ దేశాలు సామాజిక, సాంఘిక సిద్ధాంతాలను భారతదేశానికి వర్తిస్తూ పరిశోధనలు, విద్యా బోధనలు చేయటం ఏమిటి? అసలు ఒక దేశ సంస్కృతి, నాగరికత నుంచి సాంఘిక, సామాజిక సిద్ధాంతాలు రావటం ఏమిటి? అది సాధ్యమా? అని ఎవరైనా అడగవచ్చు. అలా వస్తాయి, వచ్చాయి కాబట్టే మన విద్యలకు, బోధనలకు 'భారతీయకరణ' అవసరం అని చెప్పవలసి వస్తుంది. నిజానికి భారతీయ సంస్కృతి, సాహిత్యం, నాగరికతల నుంచి మనం పరిశోధనకు తీసుకోదగ్గ అంశాలు ఎన్నో ఉన్నాయి. 'పంచతంత్రం' కథల్లోనే మన ఆధునిక సమాజానికి అన్వయించగల అనేక అంశాలు ఉన్నాయి. సామాజిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సాహిత్య రంగాలలో పరిశోధనలకు ఆయా దేశాల జానపద, సాహిత్య, ఇతిహాసిక కథలు, ఆ దేశాల్లో జరిగిన విప్లవాలు, తిరుగుబాట్లు, ఇలా ఏవైనా మూలపదార్థాలు కావచ్చును. మన దేశంలో గూడ అపారమైన సంస్కృతులు, కళలు, నాగరికతలు, విప్లవాలు, విప్లవ సిద్ధాంతాలు, సాహిత్యాలు, రాజకీయ, ఆర్థిక సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని క్షుణ్ణంగా శాస్త్రీయంగా శోధిస్తే అనేక ఆణిముత్యాల వంటి పరిశోధనలను వెలుగులోకి తేవచ్చు. అదే నిజమైన 'భారతీయకరణ' ఆలస్యంగాన్కైనా ఇది ఎంత త్వరగా ప్రారంభమైతే అంత మంచిది.

# న్యూస్ ఛానెళ్ళకి 'నూపుర్' పాఠాలు..!




ప్రవక్త మహమ్మద్‌పై నూపుర్ శర్మ వ్యాఖ్యల వివాదం అనంతరం ఇండియన్ టెలివిజన్ న్యూస్ మీడియాను అటు వామపక్షాలు, ఇటు మితవాద పక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సమాజంలో విద్వేషాలను రెచ్చగొడుతున్న శక్తులకు న్యూస్ టెలివిజన్ వేదిక అవుతున్నదని వామపక్ష ఉదారవాద శ్రేణులు వాదిస్తున్నాయి. మితవాదులేమో, ముఖ్యంగా హిందూత్వ అనుయాయులు ముస్లిం సంకుచితత్వ వాదులకే న్యూస్ టీవీ ఎక్కడలేని ప్రాధాన్యమిస్తోందని ఆరోపిస్తున్నారు. నిజమేమిటి? తొలుత వామపక్ష ఉదారవాద వాదనలను చూద్దాం. న్యూస్ టీవీ విద్వేషాలను రెచ్చగొడుతుందా? అవును అనేదే ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం. మతతత్వ విషం చిమ్మేవారికి ఇంతకు ముందుకంటే ఇప్పుడు మరింత తోడ్పాటు లభిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని దూరదర్శన్ గుత్తాధిపత్యానికి 1990ల్లో తెరపడింది. కొత్తగా ప్రభవించిన ప్రైవేట్ న్యూస్ టీవీ తన తొలి సంవత్సరాలలో నేడు మనం చూస్తున్న తీవ్ర పోటీలో చిక్కుకోలేదు. హద్దులు లేని ఈ పోటీలో 'బ్రేకింగ్ న్యూస్' భావన ఎలా వికృతమయిపోయిందో మనకు తెలుసు. సాపేక్షంగా నవీన రంగమైన న్యూస్ టీవీలో భాగస్వాములు అయిన న్యూస్ ఎడిటర్లు, విలేఖర్లు మార్కెట్ ఒత్తిళ్లకు లోనుకాకుండా పాత్రికేయ విలువలకు ఎనలేని ప్రాధాన్యమిచ్చేవారు. మరి ఇప్పుడు న్యూస్ ఛానెల్స్ సంఖ్య నాలుగు వందలకు పైగా ఉంది. రేయింబవళ్లు అవి ఎక్కడెక్కడి వార్తలను అందిస్తున్నాయి. రంగంలో ఉండాలంటే ఎప్పటికప్పుడు సరికొత్త వార్తలను అందించి తీరాలి. వీక్షకులను ఆకట్టుకునే ఉన్మాద పోటీలో అగ్రగామిగా ఉండేందుకై అవి సంయమనం లేకుండా సంచలనాన్ని సృష్టించేందుకే ప్రయత్నిస్తున్నాయి.

ఈ పరిణామం వర్తమాన న్యూస్ టీవీ తీరుతెన్నులలో సంపూర్ణంగా ప్రతిబింబిస్తోంది. తీవ్ర వాదోపవాదాలతో ఉత్కంఠభరితంగా జరిగే చర్చే వార్తా నివేదనకు తక్కువ వ్యయంతో అధిక ప్రభావశీల మార్గంగా నేటి న్యూస్ టీవీ పరిగణిస్తోంది. క్షేత్ర స్థాయిలో వార్తా సేకరణ ఒకప్పుడు న్యూస్ టీవీకి ప్రాథమిక వార్తా వనరుగా ఉండేది. అయితే ఇప్పుడు సర్వజ్ఞాన సంపన్నులయిన యాంకర్లతో కూడిన టీవీ స్టూడియో ప్రాబల్యం వహిస్తోంది. అయితే వార్తలకు కాకుండా అనుక్షణం గడబిడ జరిగే ప్రదేశంగా మాత్రమే అది ఉంటోంది. 'చర్చ' స్వభావ స్వరూపాలు కూడా నాటకీయంగా మారిపోయాయి. 1990ల్లో నేను ఒకసారి మేధావి అయిన కాంగ్రెస్ నాయకుడు విఎన్ గాడ్గిల్‌ను చర్చకు ఆహ్వానించాను లౌకికవాదంపై ఆయన రాసిన ఒక వ్యాసమే ఆ చర్చకు ప్రాతిపదిక. గాడ్గిల్‌తో వాద ప్రతివాదాలు చేసేందుకు మరో అగ్రశ్రేణి మేధావి అరుణ్ శౌరీని ఆహ్వానించాను. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ చర్చలో పాల్గొనేందుకు గాడ్గిల్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. ఒక అంశంపై సుదీర్ఘ చర్చకు గరిష్ఠంగా ఇద్దరు లేదా ముగ్గురు ప్రముఖులను మాత్రమే ఆహ్వానించడం పరిపాటిగా ఉన్న కాలమది. మరి ఇప్పుడో? ఏ చర్చనైనా తీసుకోండి. టీవీ తెరపై పది తలకాయలు తప్పక కనిపిస్తుంటాయి. వారి వాదోపవాదాలు హుందాగా జరుగుతుంటాయా? లేదు. ఒకరిపై ఒకరు అరుచుకోవడమే ఎక్కువగా కనిపిస్తుంది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థంకాదు. ఈ తరహా చర్చలనే నేను 'రావణ' స్కూల్ ఆఫ్ టాకింగ్ హెడ్స్ జర్నలిజం అని అన్నాను (వీక్షకులతో నేరుగా మాట్లాడే టీవీ యాంకర్, చర్చలో పాల్గొనే వ్యక్తుల శరీర పై భాగాలు తలలు మాత్రమే కన్పించే దృశ్యాలనే టాకింగ్ హెడ్స్ అని వ్యవహారికంగా అంటారు) మరి మృదుభాషి అయిన గాడ్గిల్ మహాశయుడు నేటి టీవీ చర్చలను చూసి ఏ విధంగా ప్రతిస్పందిస్తారో అని ఆశ్చర్యపడుతుంటాను. టాకింగ్ హెడ్స్ టీవీ కేవలం భారత్‌కు మాత్రమే పరిమితమైన ప్రసార రంగపు దృగ్విషయం కాదు. అది ప్రపంచవ్యాప్త పరిణామం. అన్ని దేశాలలోనూ సంప్రదాయ పద్ధతుల్లో వార్తా సేకరణలో మదుపులు క్రమంగా తగ్గిపోతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు వంటి అంశంపై అర్థవంతమైన చర్చల కంటే మత సంబంధిత అస్తిత్వాలపై విభేదాలను ప్రజ్వరిల్లింప చేసే చర్చలే అత్యధిక వీక్షకులను ఆకట్టుకుంటాయని ప్రతి టీవీ ఛానెల్ విశ్వసిస్తున్న రోజులివి. ఒక ఛానెల్ ప్రజాదరణను అంచనా వేసేందుకు లోపభూయిష్ట టెలివిజన్ రేటింగ్ పాయింట్ (టిఆర్‌పి) కేంద్రిత నమూనాను అనుసరించడమే ఈ పరిస్థితికి కారణమని చెప్పక తప్పదు. వినియోగదారు ద్రవ్యోల్బణం గత నెలలో ఎనిమిది సంవత్సరాల గరిష్ఠానికి పెరిగిన రోజున చాలా ఛానెల్స్ తమ ప్రైమ్‌టైమ్ కార్యక్రమాలలో ఈ అత్యంత ముఖ్య సంఘటనను ఉపేక్షించి జ్ఞానవాపి మసీదు వివాదానికి ప్రాధాన్యమిచ్చాయి. నైతిక భ్రష్ట వార్తావరణంలో ప్రాథమ్యాలు ఎంత వక్రంగా ఉంటున్నాయో ఈ విషయం తేటతెల్లం చేయడం లేదా? ఫాక్స్ న్యూస్ ఆన్ స్టెరాయిడ్స్' అనే వార్త నివేదన నమూనా 'విద్వేషం నుంచి లబ్ధి' పొందడంలో పథగామి అయిన ఫాక్స్ టీవీ నెట్‌వర్క్ వార్త సేకరణ, నివేదనకు అనుసరించే పద్ధతులను అలా ప్రస్తావించడం కద్దులో పాత్రికేయ విలువల కంటే వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోంది. ఈ శోచనీయ పరిస్థితులకు న్యూస్ రూమ్ ఎడిటర్లనే తప్పుపట్టడమెందుకు? విద్వేష ప్రసంగాలు సాధారణమైపోయిన సంఘర్షణాయుతమైన సమాజం, రాజ్య వ్యవస్థల విషమ వాస్తవాలనే న్యూస్ రూమ్ ప్రతిబింబిస్తోంది. న్యూస్ ఛానెల్స్ 'విద్వేషాన్ని' ఉత్పత్తి చేసి వ్యాపింపచేస్తున్నాయని ఆరోపిస్తున్నవారు, నూపుర్ శర్మ లాంటివారు 'అప్రధాన' వ్యక్తులు కాదనే వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పేర్కొన్నట్టుగా వారు 'అప్రధాన' శక్తులా? కానేకాదు. భారతదేశ అధికార పార్టీ ప్రధాన రాజకీయ స్రవంతికి నూపుర్ శర్మ లాంటివారు ప్రతినిధులు. అయినా మోదీ సర్కార్ వారిని అలా అభివర్ణించడమంటే చిత్తశుద్ధిరాహిత్యం మినహా మరేమీకాదు. నూపుర్ అనాలోచితంగా చేసిన వ్యాఖ్యలు టీవీ చర్చ వాదోపవాదాల వేడిలో చేసి ఉండవచ్చు. అయితే ఆమె వ్యక్తం చేసిన ముస్లిం వ్యతిరేక భావాలు, అభిప్రాయాలు సంఘ్ పరివార్ ముఖ్య విశ్వాసాలను ప్రతిబింబించడం లేదా? ఇప్పుడు వారందరూ ఆ విశ్వాసాలను దాదాపుగా నూపుర్ వ్యక్తీకరించిన తీరులోనే వ్యక్తీకరించడం లేదా? రాజకీయవేత్తలు, ముఖ్యంగా బీజేపీకి చెందినవారు ఉద్రేక జనిత భాషను ఉపయోగించడం 2014 నుంచి గణనీయంగా పెరిగిపోయిందని విద్వేష ప్రసంగాల ధోరణులను గమనిస్తున్న ఒక పరిశోధకుడు ఈ ఏడాది తొలి నెలలోనే ధ్రువీకరించారు. సరే, ఇప్పుడు మితవాదుల ఫిర్యాదును పరిశీలిద్దాం. న్యూస్ టీవీ తమ దృక్పథానికి సరైన ప్రాధాన్యమివ్వడం లేదనేది వారి ఆక్షేపణ. సరిగ్గా ఇటువంటి వాదనతోనే అమెరికాలో ఒక దశాబ్దం క్రితం ఫాక్స్ న్యూస్ ప్రభవించింది వామపక్షఉదారవాద భావాలు, అభిప్రాయాలకు విరుద్ధమైన వాదాలకు అది ప్రాధాన్యమిచ్చింది. వార్తలను నిష్పాక్షికంగా, యుక్తియుక్తంగా నివేదించడమే తమ ధర్మ సూత్రమని ఫాక్స్ టీవీ ప్రకటించింది. తీరా మితవాద ఎజెండాకు అనుకూలంగా ఉండేవారికి మాత్రమే అది ప్రాధాన్యమిచ్చింది! మన దేశంలో కూడా న్యూస్ మీడియాను నియంత్రిస్తున్న వామపక్షఉదారవాద శ్రేణుల నియంత్రణలో ఉన్న న్యూస్ మీడియా ప్రత్యామ్నాయ భావాలు, అభిప్రాయాలను చులకన చేస్తుందనే ఆరోపణలు గట్టిగా ఉన్నాయి. మితవాద రాజకీయ పక్షాల ఉత్థానంతో మీడియాలో సంప్రదాయ రాజకీయ నవ్యతకు కట్టుబడని వాటి అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యం లభిస్తోంది. ఈ వాదన కొంతవరకు మాత్రమే న్యాయమైనది. భారతీయ మీడియా చాలా వరకు హిందూత్వ భావజాలం పట్ల జాగ్రత్త వహిస్తూ వచ్చింది. నిజానికి తోసిపుచ్చింది కూడా. అయితే 1992 అనంతరం భారత రాజకీయాలలో బీజేపీ ప్రధాన శక్తిగా ఆవిర్భవించడంతో మీడియా వైఖరిలో గణనీయమైన మార్పు చోటు చేసుకుంది. గతంలో మీడియా కథనాల రీతి రివాజులను వామపక్ష ఉదారవాదులు నిర్దేశించేవారు. ఇప్పుడు వారి స్థానంలో మితవాద పక్షాల మద్దతుదారులు న్యూస్ రూమ్‌లలో నాయకత్వ స్థానాలలో ఉన్నారు. నూపుర్ శర్మ సంచలనం న్యూస్ టీవీకి ఒక మేలుకొలుపు, సందేహం లేదు. ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో అంతకంతకూ పెరుగుతోన్న సామాజిక మాధ్యమాల ప్రభావ ప్రాబల్యాలే మీడియా జగత్తు పోకడలను నిర్ణయాత్మకంగా నిర్దేశిస్తున్నాయనడంలో కూడా మరో అభిప్రాయం లేదు. అపర కుబేరుడు ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమ వేదిక ట్విట్టర్ గురించి ఏమని అభివర్ణించాడు? 'మానవాళి భవిష్యత్తుకు అతి ముఖ్యమైన విషయాలను చర్చించే డిజిటల్ టౌన్ స్క్వేర్' అని కదా. చాలా ఘనమైన మాటలు సుమా! అయితే వాక్ స్వాతంత్ర్యం పేరిట తరచు విద్వేష ప్రసంగాలు అడ్డు అదుపులేకుండా సాగే ఒక భయ విహ్వల ప్రదేశపు వాస్తవ స్థితిని గురించి తప్పుడు భావాన్ని కల్పిస్తున్న వర్ణన అది. నేడు చాలా న్యూస్ ఛానెల్స్ ట్విట్టర్ ట్రెండ్స్‌ను అనుసరిస్తున్నాయి. వాటి ప్రైమ్‌టైమ్ ఎజెండాను డిజిటల్ జగత్తులోని కోలాహలమే నిర్దేశిస్తోంది. విచారకరమైన విషయమేమిటంటే ఈ ప్రజావరణంలో, సువ్యవస్థిత రాజకీయ పోకిరీ సైన్యాలతో సహా ప్రతి ఒక్కరూ ఎంతసేపూ దౌర్జన్యాలకు పాల్పడుతూనే ఉంటారు. మరి అన్నదాత ఆత్మహత్యల కంటే వారణాసి జ్ఞానవాపి మసీదులో కనిపించిందని చెబుతున్నది శివలింగమా లేక నీటిని విరజిమ్మే యంత్రమా అన్న చర్చే ప్రాధాన్యం పొందడంలో ఆశ్చర్యమేముంది?

# సెలక నవ్వింది

నెత్తిన ఆకాశం నిర్మలంగా వుంది
ఎక్కడ వేసిన పనిముట్లు అక్కడే
నిశ్శబ్దంగా తొంగున్నాయి
పైసా సకిలింతలకు
అరువు వెక్కిరింతలకు
జుట్టు లాక్కుంటున్న రైతును చూసి
సెలక పకపకా నవ్వింది
విత్తు మొహం ఎరుగని ముంగారు
ఓ మూలకు ఒరిగిపోయి కూర్చునుంటే
నాగలి ఏకరవు పాట పాడింది
చుట్టని తలపాగాతో తల
బోసిపోయినట్టు కనిపిస్తుంటే
గంప కరువు రాగం ఆలపించింది
కూలికి వెళ్ళే కాళ్ళను మడిచినట్టు
నోటికెళ్ళే ముద్ద గొంతులో ఇరక్కపోతే
కుండ అంగలార్చింది
పై చూపులు తప్ప
నేల చూపు లేని రైతు కళ్ళల్లో
తటాకం తొణికిసలాడుతుంటే
చూరు మీద పెట్ట పెడరెక్కలేసింది
గింజల్తో పురుడోసుకోవాల్సిన నేల
ఒట్టి కడుపుతో మదనపడుతుంటే
పశువు చిత్రంగా ఎక్కిళ్ళు పెట్టి
ఏడ్చింది
వాన కార్తె కాళ్ళకు చక్రాలు
కట్టుకుని
పరుగు పరుగున వస్తుంటే
రైతు గుండె వేగం పుంజుకుంది
గట్టి పడిన దుక్కి దుమ్మును
మీదేసుకుని
రాయి రప్పను కప్పుకుని వుంటే
ఏరువాక ఏకరువు పెట్టుకుంది
సదును చేయని చేను సెలకను
అదును దాటిన విత్తు పూడికను
పీకల దాకా భరిస్తూ
సాయానికై ఏలిక వైపు రైతు
రెండు చేతులు చాస్తూ నిలబడి వుంటే
సెలక పగలబడి నవ్వేసింది.



# రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

నరసరావుపేట. జూన్ 17. (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేస్తున్న విద్యార్థి,యువజన సంఘాల నాయకులు.రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి రాష్ట్ర పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉ



న్నప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారని, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మరిచిపోయారని అని అన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో దాదాపు రెండు లక్షల 35 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే గత ఏడాది ఇది 10 వేల 134 ఉద్యోగాలు ఇస్తానని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఇ సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు నోటిఫికేషన్లో ఇవ్వని పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి నాయకులు మంద్రివేముల శ్రీనివాస్ మాట్లాడుతూ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను విడుదల చేసి నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేస్తున్నారని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి మాయమాటలతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలుగు యువత నాయకులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ వేలకు వేలు ఫీజులు చెల్లిస్తూ కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగులు కోచింగ్ తీసుకుంటూ తల్లిదండ్రులకు భారం అవుతున్నారని మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో నిరుద్యోగుల తల్లిదండ్రులు ఉన్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని లేకపోతే ఆందోళన లు ఉధృతం చేస్తామని అన్నారు.అనంతరం జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భార్గవ్ సాయి, సుధాకర్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు వైదన వెంకట్, రాజు, నితీష్ కుమార్, జి.సంతోష్ వి. శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే అంతరిక్షయానం: శాస్త్రవేత్త ఎంవైఎస్ ప్రసాద్



నరసాపురం, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపించగలుగుతున్నామని ప్రముఖ శాస్త్రవేత్త, సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ అన్నారు. సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగు కళాశాల ఆవరణలో "స్వదేశీ పరిజ్ఞానంతో భారతదేశ అంతరిక్ష యానం" అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు. తాను బాల్యంలో మొగలూరులో గడిపిన రోజలను గుర్తుచేసుకుంటూ ఆనాడు నరసాపురం నుండి మొగల్తూరుకు గతుకుల రోడ్డులో బస్సులో ప్రయాణించడానికి గంట సమయం పట్టేదని నేడు శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం నుంచి సెకనుకు 7 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రాకెట్లను ప్రయోగించ గలుగుతున్నామని ఆయన అన్నారు. ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టటానికి వుండే సాధక బాధకాలను ఆయన సవివరంగా వివరించారు. స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ మాట్లాడుతూ మన ప్రాంతమైన మొగుత్తారుకు చెందిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు ఆర్జించటం మనకి గర్వకారణమని ఆయన స్ఫూర్తితో మనదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసేలా సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త ఆర్ వి సుబ్బారావు, నరసాపురం లయన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎల్. రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, ట్రెజరర్ కె.వి స్వామి, డైరక్టర్ శ్రీహరి పాల్గునగా ట్రయినింగ్ విభాగాధిపతి సాయి కిరణ్మయి శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాదును సభకు పరిచయం చేశారు.

# ఉన్నత లక్ష్యాల సాధన కోసం కొన్ని త్యాగాలు చేయాల్సిందే: పల్నాడు జిల్లా కలెక్టర్ "శివ శంకర్'



నరసరావుపేట, జూన్ 17 యా జ్ఞి (ప్రజాపాలన ప్రతినిధి) : ఉన్నత చదువుల లక్ష్య సాధనకు కొన్ని త్యాగాలు తప్పవని, ఏ సబ్జెక్టు నయినా ఇష్టపడి చదవాలి కష్టపడి కాదు అని జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి అన్నారు. శుక్రవారం నరసరావుపేటలోని టౌన్ హాల్ నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన' భవిత' 2022 సంవత్సరంలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నప్పటినుండి చూసిన వ్యక్తులు, పరిస్థితులు దృష్ట్యా కొంత తెలుసుకొనే అవకాశం ఉంటుందని అప్పుడే లక్ష్యాలను కూడా నిర్దేశించుకోవడం జరుగుతూ ఉంటుందని ఆయన అన్నారు. కన్న కలలు సాకారం చేసుకునేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా టైం మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, అంతేకాకుండా పరిమిత సంఖ్యలో స్నేహితులను ఉంచుకోవాలి అన్నారు. ఇంటలిజెన్స్ అనేది మన చేతిలో లేదని అని కష్టపడే తత్వం మాత్రమే మన చేతుల్లో ఉంటుందని కాబట్టి కష్టపడి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత ఏమి చదవాలి ,ఎలా చదవాలి అని ప్రణాళికాబద్ధంగా నిర్దేశించుకోవాలి అన్నారు. తాను కూడా మూడు సార్లు ప్రయత్నించిన తర్వాత నాలుగోసారి నేరుగా ఐఏఎస్ కు ఎన్ని కావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒకరు ఎవరో ఒకరిని రోల్ మోడల్ గా ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. తాను థామస్ ఆల్వా ఎడిసన్ ను ఆదర్శంగా తీసుకోవడం జరిగిందన్నారు. తాను ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు ఎస్సే కాంపిటీషన్ లలో రెండో స్థానం విజేత గా అప్పటి కలెక్టర్ నాగిరెడ్డి వారి చేతుల మీదుగా ప్రైజ్ తీసుకోవడం జరిగిందని, అప్పటి హంగులు హోదాను చూసి నేను కూడా కలెక్టర్ కావాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అప్పటినుండి తన పేరు చివరన ఐఏఎస్ అని రాసుకోవడం జరిగిందని ఎవరైనా అడిగితే ఐయాం శివ శంకర్ అని చెప్పే వాడిని అని తెలిపారు. విద్యార్థులు ఎప్పుడూ నిరంతర జ్ఞానసముపార్జన లో ముందు ఉండాలన్నారు. ప్రశ్నించే తత్వం, సబ్జెక్టుపై విశ్లేషించుకోవడం చర్చించుకోవడం ముఖ్యం అన్నారు. గురుభక్తి, పెద్దల యందు గౌరవం, తల్లిదండ్రులను గౌరవించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. చదువుతోపాటు సంస్కారం అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐఏఎస్ సాధించేంతవరకు ఎంత కష్టపడింది, ఎలా చదివింది పిల్లలకు సవివరంగా వివరించారు. ఎప్పుడు లక్ష్యాలు చాలా గొప్పగా ఉండాలని సూచించారు. తాను ఐ ఏ ఎస్ పరీక్షలకు ప్రిపేర్ అయినప్పుడు జాగ్రఫీ, తెలుగు లిటరేచర్ ను ఆప్షనల్గా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిని విద్యార్థులు తమ ఆశయాలను లక్ష్యాలను లిఖితపూర్వకంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన కలెక్టర్ వారి వారి లక్ష్యాలను సాధించే విధంగా దిశానిర్దేశం చేశారు. ప్రతి సబ్జెక్టును లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా వయసు ప్రభావిత అంశాలపై దృష్టి మరల్చకుండా లక్ష్యం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎస్ ఎన్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్మెస్ సుధీర్, సాయి మాస్టర్ మరియు ప్రముఖ సైకాలజిస్ట్ కృష్ణ భరత్ తదితరులు విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తో పాటు, ఏ ఏ పరీక్షలు ఎలా నిర్వహిస్తారు తదితర వివరములను సవివరంగా తెలిపారు. కష్టపడి చదివి వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మౌనిక, తిరుపతయ్య, మరియు ఐఐటీలో సీటు పొంది నాలుగో సంవత్సరం చదువుతున్న శరత్చంద్ర తమ తమ అభిప్రాయాలను విద్యార్థినీ విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి శేషి రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ రామచంద్రారెడ్డి ఎంపీపీ సుబ్బాయమ్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం పోవాలంటే చదువు ఒకటే మార్గం



జగ్గయ్యపేట జూన్ 17ప్రజాపాలన ప్రతినిధి: చిల్లకల్లు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా చిల్లకల్లు గ్రామంలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వ విప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యు లు సామినేని ఉదయభాను ఉన్నతమైన పి. హెచ్ .డి విద్యను అభ్యసిస్తున్న రామడుగు సాయి శిరీష గౌర వంగా సన్మానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ పేదరికం నుంచి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి అంటే ఉన్నత విద్య మాత్రమే మార్గం అని, అక్షరం నీ జీవితంలో ని అడ్డంకులను తొలగించి వెలుగు రేఖలను అందిస్తుందని, పుట్టిన గడ్డకు, జన్మ నిచ్చిన తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా ప్ర పంచానికి మిమ్మల్ని పరిచయం చేసేది గొప్ప చదు వు మాత్రమే అని అటువంటి చదువుకు గౌరవ ముఖ్య మంత్రి జ గన్ మోహన్ రెడ్డి గొప్ప ప్రాధాన్యత ఇస్తు న్నారని, ఆ యన ఇచ్చిన ప్రతి అవకాశాన్ని సద్విని యోగం చే సుకోవాలని కోరారు.

## విజ్ఞాన్ నిరులా విద్యార్థునుల ప్రతిభ

**ఎన్సీసీ శిక్షణా శిబిరంలో పలు పతకాలు కైవసం**



గుంటూరు.జూన్ 17. (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు కేఎల్యూనివర్శిటీలో జరిగిన ఎన్సీసీ శిక్షణా శిబిరంలో తన కళాశాల విద్యార్థునులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు కైవసం చేసుకున్నట్లు విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థునులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పిరమిడ్ విన్యాసాలు, కుంగ్ఫూ, ఆర్మీ డెమో, తదితర పోటీల్లో తమ విద్యార్థులు సింధు, నాగసుమ, ఉమాదేవీ, వెన్నెల పలు పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యతో పాటుగా అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించే ప్రణాళికలతో సాగుతున్నామని రాధిక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సీసీ విభాగపు సమన్వయకర్త సి. హెచ్ జ్యోతిప్రియ, కళాశాల సిబ్బంది ఉన్నారు.

## శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 17, ప్రజాపాలన :జిల్లాలోని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాల వద్ద శానిటరీ కాంప్లెక్స్ (టాయిలెట్స్) నిర్మాణాలను నిర్దేశించిన సమయానికి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ జిల్లాల కలెక్టర్లతోనిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రంజిత్బాషా పాల్గొన్నారు.జగనన్న ఇళ్ల నిర్మాణాలు, ఓటిఎస్, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్క్లినిక్ల భవన నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జగనన్న ఇళ్లు, ఇతర భవన నిర్మాణాల పురోగతిని రాష్ట్ర ప్రధానకార్యదర్శికి వివరించారు. జిల్లాకు సంబంధించి రూ.23 కోట్లు భవన నిర్మాణాల బిల్లులు రావాల్సిఉందని, వాటిని విడుదల చేయవలసిందిగా ఆయనను కలెక్టర్ కోరారు. అదే విధంగా గృహ, భవననిర్మాణాల నిమిత్తం రామ్కు సిమెంట్ సరఫరా ఇంకా రాలేదని, అందుకు తగిన ఆదేశాలు జారీచేయాలని ప్రధాన కార్యదర్శిని కలెక్టర్ కోరారు.జిల్లాలో ఒక్కొక్క శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాన్ని రూ. 3 లక్షల ఖర్చుతో నిర్మిస్తుండగా, ఇప్పటి వరకు 400 శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు గాను కేవలం 50 మాత్రమే పూర్తి చేశారని, ఈవిషయంలో గ్రామీణా నీటి పారుదలశాఖ ఇంజనీరింగ్ అధికారులు బాధ్యాతరాహిత్యంగావ్యవహరిస్తున్నారని, పని తీరులో నిర్లక్ష్యం చూపేవారిపట్ల తగిన చర్యలు తీసుకుంటామని ఆ శాఖఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంలో ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు జాతీయ ఉపాధిహామి పథకం, పంచాయితీరాజ్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ శానిటరీ కాంప్లెక్సును సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో బందరు ఆర్ డివో ఐ.కిషోర్, నగర మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య,డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, హౌసింగ్ పిడి ఎన్. రామచంద్రన్, డిపివో ఎడి జ్యోతి, బందరు తహసిల్దారు డి. సునీల్బాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరబోతున్న కల.. ప్రభుత్వ ఉద్యోగులుగా సచివాలయ సిబ్బంది: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటజూన్17ప్రజాపాలనప్రతినిధి మండలపరిధిలో చిల్లకల్లు గ్రామం నందు గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రొబేషన్ డిక్లరేషన్కు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన సంద ర్భంగా ఈరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారుఈ సందర్భం గా ఉదయభాను మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ సచివాలయం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒ క్క ఆంధ్రప్రదేశ్ లోనే స్థాపించి పరిపాలనను ప్రజలకు అత్యంత చేరువయ్యేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుంద నిగ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని,ప్రజలకు సేవలందించే భాగ్యంతో పాటు భవితకు భరోసా లభించిందని హర్షిస్తూ,గ్రా మ ,వార్డు సచివాలయ ఉద్యోగులకు భద్రత లభించడమే కాకుండా,ప్రభుత్వ ఉద్యోగులుగా మారాలన్న సిబ్బం ది కల నెరవేరుతుందని,ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో ని లిచిపోయే సువర్ణ అధ్యాయానికి నాంది పలికారుఅ ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని విజయ శేఖర్ శ్రీనివాస్ గౌడ్,దొంగల జానకి రామయ్య,ఆవుల వెంకటేశ్వరావు,కటికొల ఇజ్రాయి ల్,సంపతి హుస్సేన్, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్: పి.రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 17, ప్రజాపాలన :జిల్లాలోని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్లలో పనిచేసే సిబ్బంది అవసరార్ధం నిర్మిస్తున్న శానిటరీ కాంప్లెక్స్ (టాయిలెట్స్)నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గ్రామీణ నీటిపారుదలశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో ఆయన శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాల పై మండలాల వారీగా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఒకొక్క శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 3 లక్షలు ఖర్చుపెడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 400 శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు గాను కేవలం 50 మాత్రమే పూర్తి చేశారని, పని తీరులోబాధ్యత రహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారానికికల్లా నిర్మాణాలన్ని పూర్తి కావాలని ఆదేశించారు. కేవలం ఒక్క పెనమలూరు మండలంలో మాత్రమే శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను50 శాతం పూర్తి చేశారని, మిగతా మండలాల్లో పురోగతి చాలా దారుణంగా ఉందన్నారు. దీనిపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్వామా పిడి, జిల్లా పంచాయితీ అధికారులతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటిపారుదలశాఖ ఎస్ఇ లీలాకృష్ణ, మండలాల డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## డొంక రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్లజూన్17ప్రజాపాలనప్రతినిధి:మండలపరిధిలో పెండ్యాల గ్రామంలో మండల పరిషత్ నిధులురూ .10 లక్షల అంచనా విలువతో చేపట్టిన రెండు డొంక రోడ్ల అభివృద్ధి పనులకు ,రెండు సిసి రోడ్లు, రెండు పై ప్ లైన్ నిర్మాణ పనులకు శాసనసభ్యులు జగన్ మో హన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, ఎంపీటీసీ ,వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో సేవాభావాన్ని లిఖించేలా..

# స్ఫూర్తి దాయకంగా రోటరీ సేవాకార్యక్రమాలు





చీరాల, జూన్ 17, ప్రజాపాలన : మానవత్వానికి, సేవాభావానికి మూర్తిమత్వ రూపం.., మదర్ థెరిస్సా అయితే, ప్రతి రూపం..., రోటరీ క్లబ్ చీరాల అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు, ఎన్ని ఉన్నా అలుపెరగ కుండా, విశ్రమించకుండా, ఏడాది పొడుగునా ఇంచుమించు రోజుకొకటి లెక్కన, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అంటే అత్యంత క్లిష్ట మైన విషయం. అటువంటి కష్టమైన క్లిష్టతరమైనా కూడా, మనసుపెట్టి అంకితభావంతో మనస్ఫూర్తిగా నిరంతర సేవలు అందిస్తూ, భావితరాల వారికి సైతం స్ఫూర్తిగా నిలిచిన ఘనత రోటరీ క్లబ్ చీరాలకు, ప్రత్యేకించి రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రెటరీ పోలు దాసు రామకృష్ణ, కోశాధికారి బాలగోపాల్ కుమార్, రోటరీ సభ్యుల సమిష్టి సహకారంతో, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో, చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే లా, ప్రజలకు సేవలు అందించి, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అగ్రస్థానంలో నిలిచింది. వేసవి కాలంలో విద్యార్థులకు ఉపయోగపడేలా వివిధ రకాల పోటీలు, ఉచిత శిక్షణలు, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కుట్టుమిషన్లు అందించడమే కాకుండా, ఉచిత టైలరింగ్ శిక్షణ, బ్యూటీపార్లర్ శిక్షణలు కూడా అందించారు. కరోనా కష్టకాలంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, చేసిన సేవలు ప్రజలెవరూ మరచిపోలేరు. వృద్ధాశ్రమంలో, అనాథ ఆశ్రమాలలో, అభాగ్యులకు అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ, వస్త్ర దానాలు, లోక కళ్యాణం కోసం యజ్ఞం, ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, రక్త దానం, పోలియో చుక్కల శిబిరాలు, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహం, రైల్వే స్టేషన్ లో రైలు నిలిచి పోతే అవస్థలుపడుతున్న ప్రయాణీకులకు సేవలు, తదితర లెక్కలేనన్ని అనేక రకాలైన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన ఘనత, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ కే దక్కుతుంది. పలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అవసరమైన విద్యా సామాగ్రి అందిం చిన ఘనత వీరికే సొంతం. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, క్విజ్ చదరంగం తదితర పలురకాల పోటీలను కూడా, నిర్వహించి రోటరీ యువజన వారోత్సవాలే కాదు, ఏకంగా రోటరీ యువజన వార్షికోత్సవాలు అన్నరీతిలో ఏడాది పొడవునా సేవల కొనసా గిస్తూనే ఉండటం ప్రశంసనీయం.

ప్రత్యేకతను చాటి, నేటి యువతకు స్ఫూర్తినిచ్చే అంశం.

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలలో సభ్యులందరూ కూడా, సామాజిక సేవా దృక్పథం కలిగిన వారు కావటం గొప్ప విషయం. అటువంటి రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలలో సభ్యులందరూ,ఆయా రంగాలలో అత్యంత ప్రముఖులు, కనీసం వారి అపాయింట్మెంట్ దొరకడంకోసం ఎదురు చూడాల్సిందే. అటువంటి వారు సేవా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో, తమ హోదాను పక్కనపెట్టి, స్వయంగా సేవలందిస్తూ ఉండటం నేటి యువ తకు స్ఫూర్తినిచ్చే అంశం.

అధ్యక్షుల వారిని అభినందించాల్సిందే..,

గత ఏడాది జూలై 4వ తేదీ రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసిన దోగుపర్తి వెంకట సురేష్ ను ఆయన సేవా గుణాన్ని, సామాజిక సేవా దృక్పధాన్ని ఖచ్చితంగా అభినందించాల్సిందే. పట్టువదలని విక్రమార్కునిలా, నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు, వాటిని విజయవంతం చేసేందుకు, రోటరీ సభ్యుల సమిష్టి సహకారం తో, అహర్నిశలు శ్రమించిన తీరు నిజంగా అభినందించాల్సిందే. ఆస్తులు ఉండాల్సిన అవసరమే లేదు సేవ చేయాలనే ఆలోచన, దృఢ సంకల్పం సామాజిక సేవా దృక్పథం ఉంటే చాలు. మన దగ్గర లేకపోయినా దాతల దగ్గర నుంచి అయినా సహకారం తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించడం కత్తి మీద సామే. అటువంటి కత్తిమీద సామును,అలవోకగా అధిగమించి కొన్ని వందల సేవా కార్యక్రమాలను నిర్వహించి, నూతన కమిటీకి స్ఫూర్తినిచ్చారు. రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన చలివేంద్రం మజ్జిగ చలివేంద్రాలలో, సేవకుని లా మారి, ప్రతి రోజు స్వయంగా మంచినీరు మజ్జిగ పంపిణీ చేసిన, సామాజిక సేవా భావం రోటరీ క్లబ్ చీరాల అధ్యక్షులు సురేష్ కే దక్కుతుంది. జూన్ నెలాఖరు లోగా ప్రస్తుత కమిటీ కాలపరిమితి ముగియనున్న నున్నందున, ఈ ఏడాది పొడవునా, చోటనే నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తు తెచ్చుకోవాల్సిందే మరియు రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ , పోలుదాసు రామకృష్ణ కోశాధికారి బాలగోపాల్ కుమార్ కార్యవర్గ సభ్యులు అనునిత్యం అండగా నిలిచే ఆయా రంగాల ప్రముఖులైన రోటరీ సభ్యులు తదితర ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందిద్దాం

# విద్యా సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయి : ఎమ్మెల్యే పేర్ని నాని



మచిలీపట్నం టౌన్ : జూన్ 17, ప్రజాపాలన :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంతో పాటు పేదలందరికీ ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) పేర్కొన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 34 వ డివిజన్ దేశాయిపేటలోని మునిసిపల్ హైస్కూల్లో 800 మంది విదార్థినివిద్యార్థుల సంఖ్య దాటిపోతున్ననేపథ్యంలో 1 కోటి 98 లక్షల 52 వేల 556 రూపాయలతో 17 తరగతి గదులు ( 9 గదులు బహిరంగంగా నిర్మాణం జరగనుండగా , 8 గదులు పై అంతస్తుగా నిర్మించనున్నారు) అలాగే 9 వ డివిజన్ పరిధిలోని చిలకలపూడి పాండురంగ మునిసిపల్ హైస్కూల్లో 678 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండటమే కాక సమీపంలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలుగా మార్పుచెందాయి. ఆ పరిస్థితులలో అక్కడ విద్యార్థిని విద్యార్థులు సుమారు 600 మంది ఇక్కడ పాఠశాలలో చేరే అవకాశం ఉంది. ప్రభుత్వం 72 లక్షల రూపాయల వ్యయంతో 6 తరగతి గదులు నిర్మించనుండగా, మచిలీపట్నం మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ చలమలశెట్టి వెంకటలక్ష్మి తనయుడు చలమలశెట్టి అనిల్ మరో 6 అదనపు తరగతుల నిర్మాణానికి తన స్వంత ఖర్చుతో నిర్మించేందుకు ముందుకు వచ్చారు. శుక్రవారం ఉదయం నాడు – నేడు రెండవ విడత ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పేర్ని నాని పాల్గొని అదనపు తరగతుల నిర్మానానికి భూమిపూజ నిర్వహించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ, మన బడి – నాడు నేడు స్కీమ్ 2019–20 నుంచి ప్రారంభం అయ్యిందని చెబుతూ, మూడేళ్ల వ్యవధిలో దశల వారీగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరించి స్కూళ్లకు కొత్త రూపాన్ని సంతరించే లక్ష్యంతో ఈ పథకం రూపుదిద్దుకొందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును తగ్గించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని విప్లవాత్మకంగా తీసుకువచ్చిందని చెప్పారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, టాయిలెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లతో విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బంది కోసం ఫర్నిచర్, పాఠశాలకు పెయింటింగ్స్, స్కూళ్లకు పెద్ద, చిన్న మరమ్మతులు, ఆకుపచ్చ సుద్ద బోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ గోడలు ఏర్పాటు చేస్తున్నరని తెలిపారు. మనబడి నాడు–నేడు పథకంలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కార్పొరేట్‌కు దీటుగా అధునాతన వసతులతో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. దీంతో పాఠశాలల రూపురేఖలు వేగంగా మారిపోతున్నాయన్నారు. పక్కాగా ప్రహరీలతో పాఠశాలలకు రక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అందమైన బొమ్మలతో పూల మొక్కలతో పాఠశాల ఆవరణ, తరగతి గదులను తీర్చిదిద్దారని చెప్పారు. దీంతో విద్యా సంస్కరణలతో ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు గణనీయంగా పెరుగుతున్నాయిని ఎమ్మెల్యే పేర్ని నాని వివరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్ షేక్ సలార్ దాదా, మునిసిపల్ కమీషనర్ జి. చంద్రయ్య, మునిసిపల్ ఎం ఇ త్రినాధరావు, ఏ ఇ పిల్లి ప్రసాద్, చిలకలపూడి పాండురంగ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వి వి వి కనక దుర్గా, 34 వ డివిజన్ కార్పొరేటర్ బడే రేవతి భాను, 33 వ డివిజన్ కార్పొరేటర్ మీర్ అస్గర్ ఆలీ, మునిసిపల్ కో– ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసమ్మ, 9 వ డివిజన్ ఇంచార్జ్ రాసంశెట్టి జానకి రమణ ( చంటి ), చలమలశెట్టి గాంధీ, శీలం బాబ్జి, గాజుల భగవాన్, బూరుగ రామారావు తదితరలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం లో విగ్రహం చోరీ



మచిలీపట్నం టౌన్ : జూన్ 17, ప్రజాపాలన : వెంకటేశ్వర స్వామి ఆలయం లో దేవత విగ్రహం చోరీ మచిలీపట్నం గొడుగుపేట 1400 సం" కాలం నాటి అతి పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవత విగ్రహం అపహరించారు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి పాండురంగారావు, శ్రీకాంత,గణేష్ అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు పోలీసులు తెలిపినా వివరాలప్రకారం ఇటీవల ఆలయ పునర్నిర్మాణం ప్రారంభించారు ఉత్సవ విగ్రహాలలో ఒకటైన భూదేవి విగ్రహం ఇరిగిపోవడంతో ఆ విగ్రహం పూజలు ఆదుకోవడం లేదు అని ఇదే అదునుగా ఆలయ సిబంది చేతివాటం ప్రదర్శించి విగ్రహం ను దొంగిలించారు విగ్రహం విలువ 25 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నమని ఇనుకుదురుపేట ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు ఆలయ అధికారులకు తెలియకుండా ఇదంతా జరిగిందా అని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఆలయంలో ఉన్న విగ్రహాలు ,బంగారం రక్షణ లేకుండా పోతుందని పలువురు వాపోతున్నారు అదేవిధం గా నిన్న రాబర్ట్ సన్ పేట లో రంగనాయక స్వామి ఆలయం ఆనుకుని ఉన్న దేవదాయధర్మదాయా శాఖ ప్రాంతం లో గుప్తనిధులు తవ్వకం నగరం లో కలకలం సృష్టించింది ఏకంగా 15 అడుగుల లోతు తవ్వడం తో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది ఈ తంతు అంతా ఆలయ సిబ్బంది అనుమతితో జరిగిందా అనే అనుమానం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు ఈ రెండు దేవాలయాల ఉదంతాలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒక్కరే కావడం విశేషం.



## సుబ్రహ్మణ్యం హత్య కేసు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయండి: గవర్నర్ ను కలిసిన విదసం ఐక్యవేదిక



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : కాకినాడ సుబ్రహ్మణ్యం హత్య పై పోలీసు దర్యాప్తు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసును సిబిఐకి అప్పగించాలని విశాఖ జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక గవర్నర్ ను కోరింది. ఉదయం సుబ్రహ్మణ్యం తండ్రి వీధి సత్యనారాయణను తీసుకుని ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు మరియు దళిత సంఘాల ప్రతినిధులు గవర్నర్ విశ్వ భూషన్ హరి చందన్ ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరులతో వెంకట రావు మాట్లాడుతూ హంతకుడు అధికార పార్టీ ఎమ్మెల్సీ అవడంతో దర్యాప్తు నివేదిక కేసు ప్రాథమిక రిపోర్టు నుండే పోలీసులు తడబాటుగా ఉన్నారని ఎస్సీ ఎస్టీ ల పిర్యాదు పై అట్రాసిటీ సెక్షన్ నమోదు కు విచారణ అక్కరలేదు అని చట్టం చెబుతున్నా హత్య, అట్రాసిటీ కేసు పెట్టడానికి పోలీసులు 4 రోజులు సమయం తీసుకున్నారన్నారు. సుబ్రహ్మణ్యంను తానే హత్య చేసినట్టు హంతకుడు అంగీకరించాడు. కాని సుబ్రహ్మణ్యం ను అనంతబాబు కావాలని హత్య చేయలేదు క్షణికావేశం చేశాడు అని జిల్లా ఎస్పీ చెప్పడం విడ్డూరంగా ఉంది, నిందితుడు పై రెండు కేసులు పెండింగు లో ఉండగా ఇతనికి నేర చరిత్ర లేదు అని రిమాండ్ రిపోర్టు లో రాయడం చూస్తే కేసు నుండి ఎమ్మెల్సీ ని సునాయాసంగా తప్పిం చే కుట్రదాగి ఉందని కావున ఈ కేసును సిబిఐకి అప్పగించాలని గవర్నర్ ను కోరామని, గవర్నర్ సానుకూలంగా విన్నారన్నారు. హతుడు సుబ్రహ్మణ్యం తండ్రి, తమ్ముడు వీధి నవీన్ మాట్లాడుతూ అనంతబాబుకి బెయిల్ ఇచ్చి ఎమ్మెల్సీ గా ఉంచితే మా కుటుంబం మొత్తాన్ని అంతం చేస్తాడని ఆందోళన వ్యక్తం చేశాడు. ఆర్ పి ఐ ర్రాష్ట నాయకుడు పిట్ట వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమం లో హత్యా నేరస్తుడు ఫొటోకి పాలాభిషేక%శీ% చేయడం సమాజానికి ప్రభుత్వం ఏమి సంకేతం ఇస్తుందని ప్రశ్నించారు. ఎస్ ఆర్ వేమన మాట్లాడుతూ ముద్దాయి ని ఎమ్మెల్సీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి ద సం ఐక్యవేదిక నాయకులు డాక్టర్ సుజాత, కే హరీ బాబు, నవీన్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.జాషువా



మచిలీపట్నం టౌన్ : జూన్ 17, ప్రజాపాలన :మచిలీపట్నం ఎస్ పి కార్యాలయం లో కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా పి జాషువా శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు తొలిత ఎస్పీ పోలీసు వందనాన్ని స్వీకరించి అనంతరం ఎస్ పి సిద్దార్థ్ కౌశల్ నుండి భాధ్యతను స్వీకరించారు. 2016 బ్యాచ్ కి చెందిన ఐపీఎస్ ఆఫీసర్ అని గతంలో చిత్తూరి,డిజిపి ఆఫీసు కార్యకలాపాలు, విజయవాడ డీసీపీ గా పనిచేశానని తెలిపారు కృష్ణా జిల్లా ఎస్పీ గా రావడం చాలా ఆనందం గా ఉందని అన్నారు జిల్లాల శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తామని శాంతి భద్రతలకు విఘాతంకలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని మహిళా రక్షణ, భద్రత కు మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు కొత్త ఎస్పీ జాషువాకు అధికారులు పుష్ప గుచ్చలతో ఘనంగా స్వాగతం పలికారు.

## పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :పల్లెల్లో సంపూర్ణ, మెరుగైన పారిశుద్యం నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా పంచాయతీ అధికారి, ఈఓపిఆర్డిలతో సమావేశమై పారిశుద్ధం, పంచాయతీరాజ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత, స్వచ్ఛ సమ్మేళనం, పచ్చదనం ప్రజల ఆరోగ్యానికి దిక్సూచిఅని పేర్కొన్నారు. మెరుగైన పారిశుద్య నిర్వహణతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడమే లక్ష్యంగా ఈఓపిఆర్డిలు పనిచేయాలని అన్నారు. పరిశుభ్రత పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రాంతాల్లో కూడా కంటికి కనిపించేలా పారిశుధ్యం పరిస్థితులు ఉండాలని ప్రతి 200 నుంచి 250 కుటుంబాలకు ఒక క్లాప్ మిత్ర ఉండేలా చూడాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్, సమగ్ర ద్రవ్యవ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అవసరమైన చోట్ల స్థల గుర్తింపును వచ్చేవారం లోపుగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి వచ్చిన తడి, పొడి చెత్త నిర్వహణకు ప్రతి గ్రామంలో ఒక ప్రదేశాన్ని గుర్తించి కేటగిరీల వారీగా చెత్తను విభజించి చెత్తను కొనుగోలుచేసే వారి ద్వారా కనీసం 24 గంటల నుండి 48 గంటల లోపుగా తరలించాలని అన్నారు. తడిచెత్తను వర్మి కంపోస్టు తయారు చేయడంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేస్ట్ బిల్డింగ్ మెటీరియల్ లెవలింగ్ ఏరియాలో పూడ్చడానికి, జగనన్న కాలనీలలో లెవలింగ్ ప్రాంతాలను పూడ్చడానికి వినియోగించాలని సూచించారు. మన గ్రామాలు బాగు చేసుకోవాలనే తపనతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డిపిఓ ఎం.నాగలత,ఈవోపీఆర్డీలు, అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పంపిణీకి 500 కోట్ల నుండి 650 కోట్లకు బడ్జెట్ పెంపు చేసిన ముఖ్యమంత్రి



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 17, ప్రజాపాలన :పేద రోగులకు అవసరమైన అన్ని మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల ద్వారా ఉచితంగా సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 650 కోట్ల రూపాయలు వ్యయం చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు చెప్పారు.గురువారం ఆయన రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిమురలీధర రెడ్డి, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ వినోద్ కుమార్ తో కలసి స్థానిక సెంట్రల్ డ్రగ్స్‌స్టోర్స్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్స్లో ఉన్న మందులు, ఇంజెక్షన్ల వివరాలను ఆయన పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల జాబితా ప్రకారం 608 రకాల మందులు ప్రభుత్వం జిల్లాలకు సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. వాటిని జిల్లాలోని ప్రభుత్వఆసుపత్రులకు పంపిణీ చేసేందుకు సులువైన పద్ధతిలో స్టాక్ మేనేజ్మెంట్ సిస్టం రూపొందించుకోవాలనిసెంట్రల్ స్టోర్స్ క్రమపద్ధతిలో స్టాక్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మందుల గడువు మూడు నెలలు, 6 నెలలు, ఏడాది లోపు గడువు ముగిసే మందుల వివరాలన్ని తెలుసుకొనేలా ఏర్పాట్లు చేసుకోమని డ్రగ్స్ స్టోర్ ఇన్చార్జి అధికారి మాలతిని ఆదేశించారు.కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు కలిపి 71 ప్రాథమిక వైద్య కేంద్రాలు, 12 సామాజిక ఆసుపత్రులు, ఒక్క ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉన్నాయని అయితే వాటికి సరఫరా ఏ ప్రాతిపదికన చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు వాహనాలు ఉన్నాయని ఆసుపత్రి నుండి వచ్చిన ఇండెంట్ మేరకు వారికి మందులు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఏ మందులైతే రోగులకు ఎక్కువగాఅవసరమవుతాయో వాటిని త్వరత్వరగా పంపాలని ఆదేశించారు. అలాగే ధర ఎక్కువగా ఉన్న మందులను కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. అలాగే సెప్లెక్సింగ్ఇంజక్షన్లు 6000 వరకు స్టాక్ వచ్చాయని, అవన్ని సక్రమంగా ఉన్నాయా అంటూ స్టాక్ తనిఖీ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధానతనిస్తున్నారని ఆయన చెప్పారు.అందుకే మందుల కొనుగోలుకు గత ఏడాది 500 కోట్ల రూపాయలు ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ ఏడాది650 కోట్లకు పెంచారన్నారు. జనఔషధి సప్లైయ్ చైను ఆధారం చేసుకుంటూ అవసరమైనమందులన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలకు, ఆసుపత్రులకు సరఫరా చేయాలని కృష్ణబాబు ఆదేశించారు.అలాగే ఫార్మసీ చైన్ ఆధారంగా అపోలో, మెడ్స్ వంటి ఫార్మసీల నుండి ఎంత శాతం రిబేట్ఇస్తారన్నది అంచనా వేసుకొని కావలసిన స్టాక్ తీసుకుంటామన్నారు. ఈ టెండర్ల ప్రక్రియ దాదాపుపూర్తి కావచ్చిందని మరో వారం రోజుల్లో కావలసిన మందులన్ని వస్తాయన్నారు. గతంలో డీలర్లుసకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడిందని కృష్ణబాబు చెప్పారు. ఆప్రక్రియనంతా క్రమపద్ధతిలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. నెల వ్యవధిలోమొత్తం డ్రగ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని ఆయని చెప్పారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డిఎం అండ్ హెచ్ డా.గీతాబాయి, డిసిహెచ్ఎస్ డా.జ్యోతిర్మణితదితరులు ఉన్నారు.

## కొమరాజులంకలో విషాదఛాయలు

**గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి**



రావులపాలెం(ప్రజాపాలన ప్రతినిధి) :కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామవాస్తవ్యులు ఒకే కుటుం బానికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.కొత్తపేట మండలం ఏనుగుల మహల్ సమీపంలో గురువారం అర్ధరాత్రి1:00గంటల సమ యంలో కొత్త పేట నుండి కొమ రాజులంకకు తిరిగివచ్చు చుం డగా, రావులపాలెంవైపునుండి కొత్తపేట వస్తున్న పాల వ్యాన్ పల్సర్ బైక్ బలంగా ఢీకొట్ట డం తో కొమరా జులంకగ్రా మానికి చెందిన1,అప్పన మహేష్( 20) 2,అప్పనవెంకటలక్ష్మి(40)3,అప్పనసత్యవతి( 55)అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు పోస్టు మార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సత్యవతికుమారుడునాగేశ్వరరావు మరొక మహిళ తో కలిసి కొత్తపేటలో సహజీవ నంచేస్తూఉండడంతో,నాగేశ్వరరావుభార్య వెంకటలక్ష్మి, కుమారుడు మహేష్ తోకలి సి,నాగేశ్వరరావు తల్లి సత్యవతి ముగ్గురు ద్విచ క్రవాహనంపై కొత్తపేట వెళ్లి, నాగేశ్వరరావుతోఘర్షణపడ్డారు. ఈ ముగ్గురు తిరిగి శుక్రవారం అర్ధరాత్రి కొమర్రాజు లంకతిరిగి వ స్తుండగా మందపల్లి వద్ద జరిగిన ప్రమాదం లో ముగ్గురు మృతి చెందారు. కొత్తపేట ఎస్. ఐ. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, ఉద్యమ నేత, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఆకుల రామకృష్ణ, జనసేన కొత్త పేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు, బీజేపీ నేత పాలూరు సత్యానంద%శీ%, బిజెపి రాష్ట్ర నాయకులు త మలం పూడి రామకృష్ణారెడ్డి , మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు...

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 17: ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ గురురాజు హోమియో కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణ పుర వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏలూరు రోడ్డులోని హోమియో కళాశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ వెంకటేశ్వర రెస్ట్ హోమ్, కార్ల స్టాండ్ సెంటర్, నెహ్రూచౌక్ సెంటర్ల మీదుగా తిరిగి హోమియో కళాశాల వద్దకు చేరుకుంది. యోగ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలంటు ప్ల కార్డులు చేతబూని దారిపొడవునా విద్యార్థులు నినాదాలు చేశారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప సాధన యోగ అని, యోగ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీకి హోమియో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటుగా, శారీరక దృఢత్వం కలిగి, అనేక రుగ్మతలను రూపుమాపవచ్చని హోమియో వైద్య నిపుణుడు డాక్టర్ రామ్ మాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హోమియో కళాశాల వైద్యులు ,విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి

**డిసిసి ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్**




నరసరావుపేట .జూన్ 17. (ప్రజాపాలన ప్రతినిధి) :రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పల్నాడు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై కేసులు ఎత్తివేయాలని నిరసన తెలిపారు. ఏఐసీసీ మరియు పిసిసి ప్రెసిడెంట్ శైలజానాథ్ పిలుపు మేరకు నరసరావు పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యములో రాహుల్ గాంధీ మరియు సోనియా గాంధీ మీద కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్ట్ రేట్ వారిచే తప్పుడు కేసులు బనాయించి రాహుల్ గాంధీ ని విచారణ పేరు తో ప్రతి రోజూ పిలిచి మానసికంగా హింసించడం దారుణమని , ఈరోజున కేంద్రములో మోడీ గవర్నమెంట్ ప్రజసౌమ్యం ,లౌకికవాదం లేని అపహాస్యం చేస్తూ ఆక్రమ పాలన చేస్తుంది వారి అక్రమాలు అడ్డుకట్ట వేయడానికి రాహులగాంధి భారత్ జొడో యాత్ర పేరిట కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్రకు పిలుపు ఇవ్వడంతో మోడీ %జుణ% ని ముందుకు తీసుకొచ్చి రాహుల్ గాంధీ ని నేరస్తుడుగా ముద్ర వేయడానికి ప్రయత్నము చేయడం ను తీవ్రముగా ఖండిస్తున్నామని అగ్ని పత్ పేరిట ఆర్మీ రిక్రూట్మెంట్ విధానాలు మార్చి దేశ రక్షణ విషయాలలో కూడా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం వారి అవివేకానికి పరాకాష్ట అని ప్రజా సౌమ్యాన్ని లౌకికవాదాన్ని సమాధి చేసే విధానాలతో మరియు ప్రైవేటీకరణ పేరు తో విచ్చలవిడిగా అవినీతికి పాల్పుతున్న బీజేపీ ప్రభుత్వం సాగనంపాలంటే రాహుల్ గాంధీ నీ రాబోవు 2024 ఎన్నికలలో ప్రధాన మంత్రిని చేయాలని అలా కానీ పక్షములో భారత దేశ ప్రతిష్ట ప్రపంచ దేశాల మధ్య మసక బారు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.ఎం.బాషా , సీదా కృష్ణ ,వినుకొండ నాయకులు చేకూరి సత్యనారాయణ, కాకాని రవి కిషోర్, రొంపిచర్ల మండల ప్రెసిడెంట్ స్వర్ణ శ్రీను,యూత్ నాయకులు నాగేంద్ర,కాకాని రవి కిషోర్, మస్తాన్ వలి,కొండలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసులు పై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రత్యేక దృష్టి సాధించాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా . నరసరావుపేట జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసులు పై సమగ్ర దర్యాప్తు జరిపి దృష్టి సాధచాలని జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు. లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అధ్యక్షతన పోలీస్ అధికారుల నేర సమీక్ష సమావేశము శుక్రవారం నిర్వహించారు . బిపల్నాడు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా సాగిన నేర సమీక్ష సమావేశము.లిరోడ్డు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన ముందస్తూ జాగ్రత్త చర్యలు గురించి పోలీస్ అధికారుల కు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ లతోటి.శివశంకర్ ఐఏఎస్ . స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి తమ తమ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఆయా కేసుల వివరాలతో హాజరైన పోలీస్ అధికారులు. ఆయా పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మిస్సింగ్ కేసులు, పోక్సో కేసులు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు,దొంగతనాలు మరియు దోపిడీలకు సంబంధించిన కేసులు,హత్య మరియు హత్యయత్నానికి చెందిన కేసులు. కొట్లాటలు, గొడవలు,ఇతర అల్లర్లకు సంబంధించిన కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించినారు. ముఖ్యంగా వ్యక్తుల అదృశ్యంపై నమోదైన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,సమగ్ర దర్యాప్తు జరిపి,సదరు కేసులలో తప్పిపోయిన వారిని గుర్తించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల సమస్యలున్న సున్నితమైన గ్రామాలను గుర్తించి,ఆయా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో ఆధిపత్య పోరు కోసం జరిగే గొడవలు, హత్యలు,హత్యాయత్నాలను నిరోధించాలి.అవి మరల పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.అట్టివాటికి పాల్పడే వారి వివరాలు సేకరించి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. సున్నిత గ్రామాలలో క్షేత్రస్థాయిలో నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసుకుని,సంఘ విద్రోహ శక్తులు మరియు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలి. జిల్లా పరిధిలోని మతపరమైన ప్రార్ధన స్థలాలు,ఆలయాలు, చర్చిలు మరియు మసీదులలో తప్పకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలి.తద్వారా ఆలయాల్లో దొంగతనాలు జరుగకుండా నిరోధించవచ్చు. సున్నిత గ్రామాలు/ప్రదేశాలలో తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయుడానికి చర్యలు తీసుకోవాలి. రైల్వే స్టేషన్ల భద్రతపై దృష్టి సారించి,పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి.గస్తీ ముమ్మరం చేయాలని తెలిపారు. నాటుసారా తయారీ మరియు అమ్మకం,అక్రమ మద్యం రవాణా వంటి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి,ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి చట్టపరంగా కఠినంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్క అధికారి బాధ్యతా యుతంగా పనిచేసి,జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. రిజర్వ్ పోలీస్ బలగాలు మరియు ప్రత్యేక బలగాల పని తీరును మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందించాలి. సిబ్బంది ఆయుధాల వినియోగం మరియు శారీరక దృఢత్వం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను రెవిన్యూ మరియు పోలీస్ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయం కలిగి పరిష్కరించడానికి ప్రయత్నించాలి. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, ప్రమాదం జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాల్లో రోడ్డు ప్రమాద సంకేతాలను,వేగ నియంత్రకాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) బిందు మాధవ్ ఐపిఎస్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ,ఏఆర్ అదనపు ఎస్పీ రాజు ,డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రొబేషన్ డిక్లరేషన్ పై వార్డు సచివాలయ ఉద్యోగుల హర్షాతిరేకాలు

**ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలులి**

**జగనన్న లక్ష్య సాధనకు కలిసికట్టుగా ముందుకు సాగుదాం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకంలో సచివాలయం వ్యవస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందని గుడ్ గవర్నెన్స్ కు కేంద్ర బిందువుగా మారిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రొబేషన్ డిక్లరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై వార్డు సచివాలయ ఉద్యోగులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. 25వ డివిజన్ లోని 95వ వార్డు సచివాలయ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. కొత్త పే స్కేల్ ద్వారా ఒక్కో సచివాలయ ఉద్యోగికి దాదాపు రూ. 30 వేలు జీతం అందుతుందని మల్లాది విష్ణు అన్నారు. గతంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా రచ్చబండ కార్యక్రమంతో మూడు నెలలకోసారి అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తుచేశారు. కానీ ఆ మహానేత మరణంతో ఆయన ఆశయాలన్నీ మరుగున పడ్డాయన్నారు. మరలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వైఎస్సార్ కలలు కన్న స్థానిక సుపరిపాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో సాకారం చేసి చూపారన్నారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్, ప్రతి 2వేల మంది జనాభాకు ఒక సచివాలయంతో పాలన మరింత సుగుమం అయిందన్నారు. కనుకనే దేశంలోని అనేక రాష్ట్రాల అధికారులు మన రాష్ట్రంలో పర్యటించి ఈ వ్యవస్థపై అధ్యయనం చేస్తున్నారని వెల్లడించారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ సైతం వ్యవస్థను కీర్తించడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరింత అంకిత భావంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రొబేషన్ డిక్లేర్ చేయడంపై ఉద్యోగులు ఎమ్మెల్యే మల్లాది విష్ణు ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు బంకా భాస్కర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజంపై జరుగుతున్న కక్ష్య సాధింపు చర్యలు, దాడులు తక్షణం ఆపాలి

**అహలే సున్నతుల్ జమాత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ అల్తాఫ్‌రజా చిష్తీఉల్ ఖాద్రి డిమాండ్**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : బీజేపీ ప్రభుత్వం ముస్లిం సమాజం పట్ల అనుసరిస్తున్న విధానం సరైంది కాదు.ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘించి ముస్లిం ఇళ్లపై బుల్డోజర్ దాడులకు దిగడాన్ని ఖండిస్తున్నాం.ముస్లిం లకు ఒక విధంగా,ముస్లిమేతరులకు ఒక విధమైన చట్టాలను అమలు చేసే విధానం ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం, మహమ్మద్ ప్రవక్త పై చేసిన అనుచిత వ్యాఖ్యలు భారతదేశ ఖ్యాతిని దిగజార్చింది,మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసి తప్పు చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకుని ఉంటే నిరసన ఆగ్రహాలు ఉండేవి కాదు కదా.తప్పు చేసిన వారిని వెనకేసుకు రావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ముస్లిం దేశాలు భారతదేశం పై ఆగ్రహంతో ఉన్నాయి ఇటువంటి పరిస్థితుల్లో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలపై మారణకాండ ఆస్తులు ధ్వంసం ప్రభుత్వ యంత్రాంగం ద్వారా చేయించడం కక్ష్య సాధింపు చర్యలే.భారతదేశంలో ఉన్న ముస్లింలకు మన దేశ రాజ్యాంగం , చట్టలపైన గౌరవం ఉంది. మరి అటువంటప్పుడు బీజేపీ ప్రభుత్వం చట్టాలను ఎందుకు చేతుల్లోకి తీసుకుని ముస్లిం యువకులను పోలీసుల ద్వారా వేధిస్తోంది.అయోధ్య బాబ్రీ మసీదు విషయంలో న్యాయస్థానం లో తమకు న్యాయం జరగక పోయిన చట్టాల పై ఉన్న గౌరవంతో తీర్పు ను ముస్లింలు ఆమోదించారు.ప్రార్ధనా స్థలాలపై ఎవరి విశ్వాసం వారిది ప్రార్ధనా స్థలాల సమస్య వచ్చినప్పుడు ఉన్నతమైన న్యాయ స్థానాలు ఉన్నాయి భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తితో న్యాయం కోసం ఇరుపక్షాలు పోరాటం చేయొచ్చు కానీ ఆ సాకుతో మన దేశ ప్రజలు ఎంతో ప్రేమ ఆప్యాయతలతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేయడం కరెక్ట్ కాదు.భారతదేశం లో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే భారతదేశంలో ఉన్న అన్ని మతాలకు సంబంధించిన ప్రార్ధన స్థలాలపై ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలిలి ఏ మతం కూడా ఘర్షణలకు ప్రోత్సహించదు అయినప్పటికీ మతం ముసుగులో అశాంతి నెలకొల్పాలని కోరుకుంటున్న కొంతమంది స్వార్థపరుల పట్ల జాగ్రత్త వహించాలి.మన భారతదేశంలో ఉన్న ఇరుపక్షాలు సంయమనం పాటించి మన భారతదేశ కీర్తి ప్రతిష్టలు సంస్కృతి సాంప్రదాయాలు గౌరవించాలని కోరుతున్నాం.ప్రజాస్వామ్య వాదులు , రాజకీయ పక్షాలు , ప్రాంతీయ పార్టీలు వెంటనే జోక్యం చేసుకుని ముస్లిం సమాజం పై జరుగుతున్న దాడులు నియంత్రణకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలి విజ్ఞప్తి చేస్తున్నా అని అహలే సున్నతుల్ జమాత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ అల్తాఫ్ రజా చిష్తీఉల్ ఖాద్రి అన్నారు.

## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు



గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి జూన్ 17: ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్లు అరు పతకాలతో సత్తా చాటారు. పోటీల్లో పాల్గొన్న లిఫ్టర్లలో ఇద్దరు బంగారు పతకాలు, నలుగురు రజత పతకాలు సాధించారు, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన లిఫ్టర్లను స్టేడియం కమిటీ కార్యాలయంలో కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో ఆరు పతకాలు సాధించడమే కాకుండా ఇద్దరూ లిఫ్టర్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావటం హర్షణీయమని పాలేటి చంటి అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సొమ్ము చెల్లించాలని కోరుతూ రాస్తారోకో



నరసాపురం, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వం రైతులకు ధాన్యం అమ్మిన సొమ్మును వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో రాస్తారోకో నిర్వహించి కౌలు రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి. మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ రెండు నెలలైనా రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు ఇవ్వకపోవడం ధారుణమని అన్నారు. ప్రభుత్వం రైతులు ముందస్తుగా సారవా సాగు చేపట్టాలని ప్రచారం చేస్తుందని కానీ ధాన్యం డబ్బులు రెండు నెలలు గడుస్తున్నా ఇవ్వకపోతే తెచ్చిన అప్పులు తీర్చకుండా సాగు ఎలా చేపడతారని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చే హామీని తగ్గించడంతో ప్యాడీ ప్రొక్యూర్ మెంట్లో తేడాలొచ్చి కొంత మందికి ధాన్యం డబ్బులు ఎప్పటికి పడతాయో తెలియని పరిస్థితి ఉందని ఆయన ఆంధోళన వ్యక్తంచేసారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు ఇవ్వకపోతే జాతీయ రహదారులను ధిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులసంఘం నాయకులు కవురు శ్రీనివాసు, పిల్లి కామేశ్వరావు, తానుకొండ సీతారామకృష్ణ, యోలూరి రాంబాబు, కవురు ఏడుకొండలు, పిల్లి రాఘవులు, మంచెం సత్యనారాయణ, బందెల ప్రసాదు, యోలూరి కృష్ణయ్య, తణుకుల ధర్మారావు, కవురు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ చైర్మన్ మండవ వరలక్ష్మిని పరామర్శించిన మొండితోక అరుణ్ కుమార్



హైదరాబాద్ జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి: నగరం లోని బంజారా హిల్స్ వెల్నెక్స్ మెడికల్ రిహాబిలి టేషన్ సెంటర్ లో అనారోగ్యంతో చికిత్స పొందు తున్న నందిగామ నగర పంచాయతీ చైర్మన్ మండవ వరలక్ష్మిని నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులతో క లిసి శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ మండవ వరలక్ష్మి త్వరగా కోలుకుంటున్నారని , ఎప్ప టికప్పుడు ఆమె ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మా ట్లాడుతున్నామని ,పూర్తిస్థాయిలో ఆమె ఆరోగ్యం కు దుట పడాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ,అదేవిధంగా ఇన్చార్జ్ చైర్మన్ మాడుగుల నాగరత్న మ్మ మరియు కౌన్సిల్ సభ్యులు –వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ వరలక్ష్మిని పరామర్శించి ,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటికి సిపిఎం పార్టీ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 17: సిపిఎం పార్టీ గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం నుండి ప్రారంభించారు. తొలిరోజు పట్టణంలోని పంచవటి కాలనీలో ఇంటికి వెళుతూ ప్రజా సమస్యలను సిపిఎం పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. తొలిరోజు తాము పర్యటించిన పంచవటి కాలనీలో సమస్యలతో ప్రజలు స్వాగతం పలికారని, ఏ ఇంటికి వెళ్ళిన ప్రతి ఒక్కరు ఏదో ఒక సమస్యతో ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ నాయకులు ఆర్సిపి రెడ్డి చెప్పారు. ప్రజల నుండి క్రమం తప్పకుండా పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారికి కనీస వసతులు కూడా కల్పించడంలో చర్యలు తీసుకోకపోవడం దారుణమని సిపిఎం నాయకులు ఖండించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సిపిఎం నాయకులు చెప్పారు.



## సుకుమార్ కు థ్యాంక్స్ చెప్పిన దిల్ రాజు వారసుడు



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఫ్యామిలీ నుండి హీరోగా రౌడీ బాయ్స్ తో ఎంట్రీ ఇచ్చిన అశ్విన్ రెడ్డి మొదటి ప్రయత్నంలోనే నటుడిగా పాస్ అయ్యాడు. కమర్షియల్ గా కూడా ఆ సినిమా సక్సెస్ గా నిలిచింది అంటూ యూనిట్ సభ్యులు ప్రకటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈ రౌడీ బాయ్ అశ్విన్ రెడ్డి రెండవ సినిమా 'సెల్ఫిష్' ప్రయత్నాల్లో ఉన్న విషయం తెల్సిందే.రెండవ సినిమా బాధ్యతలను ప్రముఖ దర్శకుడు సుకుమార్ భుజాన వేసుకున్నట్లుగా తెలుస్తోంది. విశాల్ ఖాసి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు స్క్రీన్ ప్లే మరియు డైలాగ్స్ ను సుకుమార్ అందిస్తున్నాడు. అంతే కాకుండా దర్శకత్వ పర్యవేక్షణ తో పాటు అన్ని విషయాలను కూడా సుకుమార్ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారట.సెల్ఫిష్ కు సంబంధించిన చిత్రీకరణ ఇప్పటికే జరుగుతోంది. షూటింగ్ కు సంబంధించిన విషయాలను.. ఇప్పటి వరకు పూర్తి అయిన రషెష్ ను సుకుమార్ కు చూపించి వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి సోషల్ మీడియాలో ఈ ఫోటోలను షేర్ చేసి దర్శకుడు సుకుమార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సినిమా బాధ్యతలు ఆయన చూసుకుంటున్నట్లుగా చెప్పకనే చెప్పాడు.సుకుమార్ గతంలో సూపర్వైజ్ చేసిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఉప్పెన సినిమా తో పాటు ఆయన శిష్యులు దర్శకత్వం చేసిన చాలా సినిమాలను ఆయన వెనుక ఉండి నడిపించాడు. వాటిలో ఎక్కువ శాతం సినిమాలు సక్సెస్ అయ్యాయి. కనుక సెల్ఫిష్ సినిమా కూడా తప్పకుండా విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఇండస్ట్రీ వర్గాల వారిలో మరియు ప్రేక్షకుల్లో ఉంది.ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న స్టార్స్ అంతా కూడా స్టార్స్ కిడ్స్ అనే విషయం తెల్సిందే. కనుక దిల్ రాజు ఫ్యామిలీ నుండి వచ్చిన ఈ అశ్విన్ రెడ్డి కూడా వరుస సినిమాలతో కాస్త జాగ్రత్తగా స్క్రిప్ట్ లను ఎంపిక చేసుకుని ప్రేక్షకుల ముందుకు వస్తే తప్పకుండా మంచి స్టార్ గా నిలుస్తాడని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దిల్ రాజు బ్యానర్ లో ఎంతో మంది నటించి స్టార్స్ అయ్యారు. కనుక అశ్విన్ రెడ్డి ని స్టార్ గా చేయడం కోసం దిల్ రాజు మరియు ఆయన సోదరుడు తీవ్రంగా కృషి చేస్తారు అనడంలో సందేహం లేదు.

## 1 మిలియన్ క్లబ్ కి అతి చేరువలో "అంటే సుందరానికీ".!



నాచురల్ స్టార్ నాని హీరోగా నజ్రియా ఫహద్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకు వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "అంటే సుందరానికీ". క్లీన్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఆకట్టుకుంటున్న ఈ చిత్రం డీసెంట్ వసూళ్లను నమోదు చేసింది. అయితే యూఎస్ బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం మంచి వసూళ్లనే అందుకుంది. అలా వీక్ డేస్ లోకి వచ్చాక అయితే కాస్త స్లో అయ్యింది కానీ 1 మిలియన్ డాలర్స్ మార్క్ ని అయితే ఈ చిత్రం అందుకోవడం గ్యారెంటీ అని ట్రేడ్ వర్గాల వారు చెబుతున్నారు. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం అయితే ఈ రెండు రోజుల్లో 1 మిలియన్ డాలర్ క్లబ్ లోకి చేరనున్నట్టు తెలుస్తుంది. దీనితో మన టాలీవుడ్ నుంచి హీరోస్ నుంచి అయితే అత్యధిక 1 మిలియన్ డాలర్ సినిమాలు ఉన్న హీరోగా నాని కూడా టాప్ 5 లో నిలిచాడు.

## తెరపైకి మరో సంచలన బయోపిక్



ఇటీవల కాలంలో బయోపిక్ సినిమాలకు ఏ రేంజ్ లో ఆదరణ దక్కుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎక్కువగా స్ఫూర్తిని ఇచ్చే ఎమోషనల్ రియల్ స్టోరీ లపై దర్శక నిర్మాతలు ఫోకస్ చేస్తున్నారు. ఇక ప్రముఖ నిర్మాణ దిగ్గజం -సిరీస్ కూడా అదే తరహాలో వరుస బయోపిక్లను ప్రకటిస్తోంది. ఇక ఇప్పుడు మరో బయోగ్రాఫికల్ డ్రామాపై కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రముఖ కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు ఇండియాస్ కాఫీ కింగ్ వీజీ సిద్ధార్థ జీవితంపై త్వరలో సినిమా రూపొందనుందట. సిద్ధార్థ ఆర్థిక నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.బ్యాక్ లోన్స్ వేల కోట్లకు భారం కావడం తో ఆయన ఆ తరువాత మళ్ళీ నిలదొక్కుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. అతను 29 జూలై 2019న అదృశ్యమయ్యాడు. రెండు రోజుల తర్వాత సిద్ధార్థ మృతదేహం మంగళూరు సమీపంలోని నేత్రావతి నదిలో కనుగొనబడింది. మృతికి కారణం ఆత్మహత్యగా పోలీసులు ప్రకటించారు.ఇక ఆయన సతీమణి మాళవిక ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా నష్టాల్లో ఉన్న సస్థతోనే మళ్ళీ లాభాలను అందుకొని సగం వరకు అప్పులను తీర్చేశారు. ఇక ప్రముఖ రైటర్స్ రుక్మిణి రావు ప్రొసెన్జిత్ దత్తా రచించిన 'కాఫీ కింగ్ - ది స్విఫ్ట్ రైజ్ అండ్ సడెన్ డెత్ ఆఫ్ కేఫ్ కాఫీ డే ఫౌండర్ విజి సిద్ధార్థ' అనే పుస్తకం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్ను ప్రకటిస్తూ టి-సిరీస్ ట్వీట్ చేసింది. కర్మ మీడియా ఎంటర్టైన్మెంట్ అలాగే టి-సిరీస్ ఫిల్మ్స్ భాగస్వామ్యంలో ఆల్మైటీ మోషన్ పిక్చర్ ఎంటర్ప్రెన్యూర్ పార్ ఎక్సలెన్స్ వారి ఇండియాస్ కాఫీ కింగ్ విజి సిద్ధార్థ జీవిత చరిత్రకు ఏవి హక్కులను పొందినందుకు ఆనందంగా ఉంది.. అని సోషల్ మీడియా ద్వారా వివరణ ఇచ్చారు. ప్రస్తుతం అందుకు ప్రస్తుతం దర్శకుడు నటీనటుల విషయంలో చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ఈ విషయంలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మొత్తం నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల గురించి రాబోయే రోజుల్లో అధికారి క ప్రకటన వెలువడనుంది. ఇక ఎవరికి తెలియని సిద్ధార్థని సినిమాలో చూపించాలని అనుకుంటున్నారు.

## జాన్వీ గుడ్ లక్ జెర్రీ ఓటీటీకే




శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీకపూర్ గత ఏడాది హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన రూహీ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. హార్దిక్ మెహతా డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రాజ్ కుమార్ రావు వరుణ్ శర్మ కీలక పాత్రల్లో నటించారు.హారర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. ఈ మూవీ తరువాత జాన్వీ నటిస్తున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ గుడ్ లక్ జెర్రీ. జాన్వీ టైటిల్ పాత్రలో నటించింది.సిద్ధార్థ్ సేన్ గుప్త దర్శకత్వం వహించారు. 2018 లో విడుదలైన తమిళ చిత్రం కొలమావు కోకిల ఆధారంగా ఈమూవీని రీమేక్ చేశారు. నయనతార ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీని బీస్ట్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించారు. అయ్యంగరన్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై అల్లిరాజా సుభాస్కరన్ నిర్మించారు. తమిళంలో సంచలన విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఇదే మూవీని జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో గుడ్ లక్ చెర్రీ పేరుతో రీమేక్ చేశారు.అయితే ఈ మూవీని థియేటర్లలో రిలీజ్ చేయడం లేదు. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డీస్నీ ప్లస్ హాట్ స్టార్ లో జూలై 29 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ జాన్వీ కపూర్ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ని శుక్రవారం సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకుంది.భయం భయంగా చూస్తూ చేతిలో గన్ పట్టుకుని ఫైరింగ్ కి రెడీగా వున్న యువతిగా జాన్వీ కనిపిస్తున్న తీరు ఇంట్రెస్టింగ్ వుంది. మరో పోస్టర్ లో తెరిచిన టిఫిక్ బాక్స్ ల మధ్య హెడ్ మాత్రమే కనిపిస్తూ భయంతో వణికిపోతున్న యువతిగా జాన్వీ కనిపిస్తున్న తీరు కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లకు ఆసక్తికరమైన క్యాప్షన్ ని జతచేసింది జాన్వీ. కొత్త అడ్వెంచర్ కోసం నేను బయటికి వచ్చాను. నాకు గుడ్ లక్ చెప్పరూ? అంటూ ఆసక్తికరంగా క్యాప్షన్ ఇచ్చింది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీని పంజాబ్ చండీఘడ్ లలో చిత్రీకరించారట. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ తో కలిసి ఆనంద్ ఎల్. రాయ్ నిర్మించారు. ఈ మూవీతో అయినా జాన్వీ స్టార్స్ సినిమాల్లో నటించే అవకాశాన్ని సొంతం చేసుకుంటుందో చూడాలి.

## రీల్ విరాటపర్వం వెనకున్న రియల్ స్టోరీ తెలుసా?




శుక్రవారం వచ్చిందంటే కొత్త సినిమాలతో థియేటర్లు కళకళలాడుతుంటాయి. అయితే.. కరోనా తర్వాత పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. మహమ్మారికి ముందు శుక్రవారం నాటి పండుగ వాతావరణం ఇప్పుడు అంతగా లేదనే చెప్పాలి. అయినప్పటికీ కొన్ని సినిమాల విడుదల వేళ.. మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొంటాయి. తాజాగా అందరి నోట నానుతున్న మూవీ 'విరాటపర్వం'. వేణు ఊడుగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది కానీ.. ఎప్పటికిప్పుడు ఏదో ఒక ఇష్యూతో రిలీజ్ పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ రోజు విడుదలైన ఈ మూవీకి సంబంధించిన రియల్ స్టోరీ తెలిస్తే.. ఈ సినిమాను అస్సలు మిస్ కారనే చెప్పాలి.దగ్గుబాటి రాణా.. సాయి పల్లవి నటించిన ఈ మూవీలో రియల్ స్టోరీ. విప్లవ భావాలున్న ఒక మహిళ నక్సలైట్లతో కలిసి పని చేసేందుకు వెళ్లటం.. అయితే ఆమెను నక్సలైట్లు పోలీసు ఇన్ ఫార్మర్ అన్న అనుమానంతో కాల్చి చంపేస్తారు. స్థూలంగా ఉన్న ఈ కథ.. నిజంగా జరిగింది. వరంగల్ జిల్లాకు చెందిన సరళ అనే మహిళకు సంబంధించిన రియల్ స్టోరీ. ఆమె జీవితం ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు.రీల్ స్టోరీ ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే.. రియల్ స్టోరీకి వెళితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన స్వరాజ్యం.. భిక్షమయ్య గారాలపట్టి సరళ. తండ్రి వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తి. సీపీఐ ఆర్గనైజర్ గా పని చేసేవారు. వారి కుటుంబం ఇప్పటి భూపాలపల్లి జిల్లా మోరంచపల్లిలో ఉండేవారు. ఆ ఇంట్లో నాలుగో సంతానంగా పుట్టిన సరళ అంటే ఇంట్లోని వారందరికి గారాబం. అల్లారు ముద్దుగా ఆమెను పెంచారు. అప్పట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం వామపక్ష భావజాలంతో ఉండిపోవటంతో.. పిల్లల చదువుల కోసం ఖమ్మంకు వెళ్లిపోయింది సరళ కుటుంబం. పేదరిక నేపథ్యంలో చుట్టూ ఉన్న ప్రజలు పడుతున్న బాధల్ని చూసిన సరళ.. ఎలాగైనా ఉద్యమంలోకి వెళ్లాలని.. నక్సలైట్లతో కలిసి పని చేయాలని భావిస్తుంది. ఇంటర్ పూర్తి కాగానే ఇంట్లో చెబితే వద్దంటారని.. వారికి చెప్పకుండా అడవి బాట పడుతుంది. అప్పటి పీపుల్స్ వార్ లో పని చేస్తున్న శంకరన్నను వెతుక్కుంటూ ఖమ్మం నుంచి నిజామాబాద్ అడవుల్లోకి వెళుతుంది. అయితే.. పీపుల్స్ వార్ నక్సలైట్లు మాత్రం సరళను పోలీస్ ఇన్ ఫార్మర్ అనుకొని చంపేశారు. ఇంట్లో నుంచి వెళ్లిన 35 రోజుల తర్వాత పీపుల్స్ వార్ విడుదల చేసిన లేఖలో సరళ చనిపోయిందన్న విషయాన్ని వారి కుటుంబ సభ్యులు తెలుసుకుంటారు. దీంతో వారి కుటుంబం మొత్తం విషాదంలో మునిగిపోతుంది.సరళ జీవితం ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తీశారు. అయితే.. సరళ కుటుంబ సభ్యులు ఎవరూ కూడా సినిమాను ముందు ఎలాంటి మార్పులు చేర్పులు చెప్పలేదని సరళ సోదరుడు మోహన్ రావు చెప్పారు. సినిమాను తీసే విషయంలో దర్శకుడికి పూర్తి స్వేచ్ఛ ఉండాలనే ఆ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ఇంతకూ మోహన్ రావు ఎవరంటే.. ప్రస్తుతం వరంగల్ లోని ప్రశాంతి ఆసుపత్రి ఛైర్మన్. అడవికి వెళ్లిన తర్వాత సరళ అనుభవించిన కష్టాల గురించి లోతుగా పరిశీలించి సినిమాను తీసినట్లుగా చెబుతున్నారు. ఈ సినిమాను థియేటర్ లో తమ కుటుంబ సభ్యులు మొత్తం కలిసి చూడాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. తమ చెల్లిని కాల్చి చంపిన వైనంపై క్షమాపణలు చెబుతూ పీపుల్స్ వార్ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. తాజాగా రానా.. సాయి పల్లవితో కూడిన సినిమా టీం సభ్యులు సరళ కుటుంబ సభ్యుల్ని కలిశారు. ఈ సందర్భంగా సాయిపల్లవిని చూసినంతనే వారి కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి గురై ఏడ్చేయటంతో అక్కడి వాతావరణం గంభీరంగా మారింది.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com